## సోనియాగాంధీతో సీఎం రేవంత్ భేటీ




TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం జూన్ 9,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం జూన్ 9,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# విజయాలు 'రా మోజీ'హుజూర్!

**విలువలే పునాదులుగా దిగిన వైనం**

**సమాజ హితమే ఆయన అభిమతం**

**నిరంతర శ్రమ.. నిత్యం కొత్తదనం కోసం తపన..**

**నిజాయితీతో కూడిన వ్యాపారం... చెక్కుచెదరని ఆత్మస్థైర్యం**

**పుట్టిన నేల కోసం, చుట్టూ ఉన్న సమాజం కోసం**

**గట్టిమేలు తలపెట్టే మొక్కవోని సంకల్పం... పునాదులుగా**

**పగలూరాత్రి పరిశ్రమించి రామోజీరావు సృష్టించిన**

**మహాసామ్రాజ్యంరామోజీ గ్రూప్!**







**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మాతృభాష పరిరక్షణకు కృషి చేయడం.. రామోజీరావు చేపట్టిన మరో మహాయజ్ఞం. పరాయి భాషలపై మోజు.. తెలుగు పలుకు ఉనికినే ప్రశ్నార్థకం చేసే దుస్థితి మధ్య.. అమ్మభాషలోని కమ్మదనాన్ని నేటి తరాలకు చాటిచెప్పే బృహత్ బాధ్యతల్ని భుజానికెత్తుకున్నారు. లాభాపేక్షలేని రామోజీ ఫౌండేషన్ ద్వారా.. తెలుగు వెలుగు మాసపత్రికను ప్రచురించి.. మాతృభాషాభివృద్ధికి కృషిచేశారు. బాలభారతం ద్వారా చిన్నారుల్లో జ్ఞానం, సృజన, ప్రగతిశీల ఆలోచనా విధానం వంటి గుణాల్ని అలవర్చే ప్రయత్నం చేశారు.విలువలే మూలస్తంభాలుగా... అడుగుపెట్టిన ప్రతిరంగంలో చెరగని ముద్ర వేశారు రామోజీరావు! సాధించిన దానితో ఆగిపోక... సరికొత్త లక్ష్యాల సాధనకు వడివడిగా అడుగులు వేసి.. అసంఖ్యాక ప్రజల హృదయాల్ని గెలుచుకున్నారు. నిత్యం ఉషోదయంతో సత్యం నినదించుగాక అంటూ తెలుగువాకిళ్ల వెలుగుచుక్కలా ప్రభవించే ఈనాడు... క్షణక్షణం ఆనంద వీక్షణం అందించే వినోదాల ప్రభంజనం ఈటీవీయావద్భారతానికి 13 భాషల్లో క్షణాల్లో వార్తలు అందించే డిజిటల్ విప్లవం ఈటీవీ భారత్... దుక్కిదున్ని జాతికి పట్టెడన్నం పెట్టే రైతన్నకు అండదండగా నిలిచిన అన్నదాత... ప్రపంచంలోనే అతి పెద్ద చిత్రనిర్మాణ ప్రాంగణం రామోజీ ఫిలింసిటీ...అన్నీ ఆయన మానస పుత్రికలే! మీడియా సంస్థ సారథిగా ప్రజాహితంకోసం పాటుపడినా... మాతృభాష పరిరక్షణకు నడుంకట్టినా, చైతన్య దీపికల్లాంటి సినిమాలు నిర్మించినా... భూతల స్వర్గాన్ని తలపించే చిత్రనగరిని సృష్టించినా... ఆయనకు ఆయనే సాటి! ప్రభుత్వాలకు దీటుగా... వేల మందికి ప్రత్యక్ష ఉపాధి... లక్షలమందికి పరోక్ష లబ్ధి చేకూర్చారు రామోజీ!

**తొలి అడుగు ఇలా...**

1961లో వివాహానంతరం, సతీమణి రమాదేవితో కలసి రామోజీరావు  దేశ రాజధానికి మకాం మార్చారు. దక్షిణ దిల్లీ కరోల్‌బాగ్‌లో నివసించారు. దిల్లీలో ఆర్టిస్టుగా.. తనను  తాను తీర్చిదిద్దుకున్నారు. కృషి ఉంటే ఘన ఫలితాలు తథ్యమనే నమ్మకం కుదిరింది. నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. వ్యాపార దక్షత పెరిగింది. ముఖ్య విషయాలలో స్పష్టత వచ్చింది. నిరంతర అధ్యయనం, నిశిత పరిశీలనతో ప్రజాహిత వ్యాపారం చేపట్టాలని రామోజీ భావించారు. తను చేసే పని పదిమందికీ ప్రయోజకంగా ఉండాలని అభిలషించారు. 1962లో పెద్దకుమారుడు కిరణ్ పుట్టిన తరువాత ఓ నిర్ణయానికి వచ్చారు. అదే ఏడాది రామోజీ దిల్లీలో ఉద్యోగపర్వం ముగించారు. వ్యాపార రంగ ప్రవేశానికి  మార్గం నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు..

**విజయానికి మార్గదర్శి**

రామోజీరావు వ్యాపార ప్రస్థానంలో తొలి అడుగు.. మార్గదర్శి చిట్‌ఫండ్స్! 1962లో నమ్మకమే పెట్టుబడిగా, విశ్వసనీయతే ఆలంబనగా ఏర్పాటైందీ సంస్థ. మార్గదర్శి తోడుంటే.. ఆనందం మీ వెంటే... అనే నినాదం తర్వాత కాలంలో లక్షలాది ఖాతాదారులకు తారకమంత్రమైంది. చిట్‌ఫండ్ వ్యాపారం అంటే అదేదో ఆడవారి వ్యవహారం అని భావించిన రోజుల్లో... రామోజీరావు  పట్టుదలతో వసూళ్లు, చెల్లింపుల్లో కచ్చితత్వంతో ముందుకు సాగారు. ఖాతాదారుల్లో విశ్వాసం ఏర్పడింది. సిబ్బంది క్రమశిక్షణ, అంకిత భావం, యాజమాన్య విశ్వసనీయత కారణంగా మార్గదర్శి శరవేగంగా అభివృద్ధి చెందింది. ఆర్థిక క్రమశిక్షణ, అంకితభావం, విశ్వసనీయత.. ఈ మూడూ మార్గదర్శికి మూడు మంత్రాక్షరాలు! అవే మార్గదర్శిని దేశంలోనే అగ్రశ్రేణి చిట్‌ఫండ్ సంస్థగా నిలిపాయి. 60 ఏళ్ల ప్రస్థానంలో 60లక్షల మంది ఖాతాదారులకు సేవలు అందించే ఘనత దక్కేలా చేశాయి. అదే స్ఫూర్తితో.. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాల్లో 113 శాఖలు, 3లక్షలకు పైగా ఖాతాదారులు, 4వేల మందికిపైగా ఉద్యోగులు, 18వేలకుపైగా ఏజెంట్లతో విలువలకు కట్టుబడి ముందుకు సాగుతోంది మార్గదర్శి..

**రైతుబిడ్డగా రుణం తీర్చుకోవాలని..**

మార్గదర్శితో విజయయాత్రలో తొలి అడుగుపడినా... ఆయన ఏనాడూ మూలాలను మరచిపోలేదు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి.. రైతుల కష్టాల్ని చూస్తూ పెరిగిన ఆయన.. సాగుబడికి తనవంతు సాయం చేయాలని సంకల్పించారు. ఆ బలమైన ఆలోచన నుంచి పుట్టుకొచ్చిందే.. అన్నదాత! 1969లో మీడియా రంగంలో తొలి అడుగువేస్తూ.. అన్నదాత పత్రికను ప్రారంభించారు రామోజీరావు. రైతుల కోసం ప్రత్యేకంగా ఓ పత్రిక పెట్టడం సంచలనం! అలాంటి సాహసానికి ఒడిగట్టిన రామోజీ... వ్యవసాయ వైజ్ఞానిక కేంద్రాలకు, కర్షకులకు మధ్య తిరుగులేని వారధిని నిర్మించారు.

మిగతా 2 వ పేజీలో

---

# అమరావతిలో కదలిక!

**రాజధానిలో ముళ్ల కంపల తొలగింపు పనుల ప్రారంభం**

**70కి పైగా పొక్లెయిన్‌లు.. రాత్రి, పగలు కార్యకలాపాలు**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాజధాని అమరావతికి పట్టిన పీడ విరగడైంది.. పనుల్లో కదలిక మొదలైంది.. స్తబ్ధత తొలగుతోంది.. ఐదేళ్లుగా స్తంభించిన నిర్మాణ పనులు తిరిగి పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి.

### ఫోరెన్సిక్ ల్యాబ్ భవన నిర్మాణ పనులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతికి పట్టిన పీడ విరగడైంది.. పనుల్లో కదలిక మొదలైంది.. స్తబ్ధత తొలగుతోంది.. ఐదేళ్లుగా స్తంభించిన నిర్మాణ పనులు తిరిగి పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నుంచి రాజధాని నగర పరిధిలోని గ్రామాల్లో రహదారులు, ముఖ్యమైన కట్టడాలు, నిర్మాణాల వెంబడి ఉన్న ముళ్ల కంపలను, ముళ్ల చెట్లను పొక్లెయిన్‌లతో తొలగిస్తున్నారు. సుమారు 70కి పైగా జేసీబీలు రాత్రి, పగలు తేడా లేకుండా రాజధానిలో పనులు చేస్తున్నాయి. సీఆర్డీఏ అధికారులు వాటిని పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 12న ఎన్టీఆర్ జిల్లా గన్నవరం సమీపంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మిగతా 2 వ పేజీలో

# అధికారిక లాంఛనాలతో

## రామోజీ అంత్యక్రియలు: సీఎం రేవంత్ ఆదేశాలు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

"రామోజీరావు మరణం చాలా బాధాకరం. పత్రికలు, ప్రసార మాధ్యమాల రంగంలో దేశానికే ఆయన ఆదర్శంగా నిలిచారు. పత్రికలు, ప్రసార సాధనాలు కూడా ప్రతిపక్ష పాత్ర పోషిస్తాయని నిరూపించారు. ప్రజా సమస్యలను లేవనెత్తి ప్రజలకు మేలు జరిగే విధంగా పోరాటం చేశారు. తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశానికే ఆయన మృతి తీరని లోటు" అని రేవంత్ అన్నారు.

రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ద్వారా ఆదేశించారు.

మిగతా 2 వ పేజీలో





# సోనియాగాంధీతో సీఎం రేవంత్ భేటీ

**సోనియాగాంధీతో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలు, పార్టీ నేతలు**



అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

దిల్లీలో శనివారం కాంగ్రెస్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల గురించి ఆమెకు వివరించారు. తాజాగా ఉప ఎన్నికల్లో ఓ ఎమ్మెల్యే స్థానాన్ని, ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకున్నట్లు చెప్పారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్, అనిల్‌కుమార్, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణను సోనియాకు పరిచయం చేశారు. పార్టీ నేత దిగ్విజయ్ సింగ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఉన్నారు.

# ఆరోగ్యశ్రీలో మరో 65 కొత్త చికిత్సలు

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో మరో 65 చికిత్సలను చేర్చినట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. యాంజియోగ్రామ్, పార్కిన్‌సన్స్, వెన్నెముక తదితర ఖరీదైన చికిత్సలను జాబితాలో చేర్చామని, ప్రస్తుతం ఈ పథకం కింద అమలులో ఉన్న చికిత్సల ప్యాకేజీ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు అవసరమైన రూ.497.29 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 'రాష్ట్రంలో 1,402 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాం. 1,672 చికిత్సలకు ప్రభుత్వం సహాయాన్ని అందజేస్తోంది. ఈ పథకం కింద కొత్త చికిత్సా విధానాలపై సమీక్షించాం. 1,375 చికిత్సలకు ప్యాకేజీ ధరలు పెంచాలని వైద్య నిపుణులు సూచించిన మీదట ఆ మేరకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటివరకు అమల్లోలేని 65 అధునాతన చికిత్స విధానాలనూ ఇకపై ఈ పథకంతో అమలు చేస్తాం. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్‌లో ఉన్న 98 చికిత్సలను ఇటీవల ఆరోగ్యశ్రీలో చేర్చడంతో రోజుకు సుమారు రూ.189.83 కోట్ల అదనపు ఖర్చు ప్రభుత్వంపై పడుతోంది. అదనంగా చేర్చిన చికిత్సలతో రూ.158.20 కోట్ల ఖర్చు పెరుగుతుంది' అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# అమరావతిలో కదలిక!

## ఫోరెన్సిక్ ల్యాబ్ భవన నిర్మాణ పనులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతికి పట్టిన పీడ విరగడైంది.. పనుల్లో కదలిక మొదలైంది.. స్తబ్ధత తొలగుతోంది.. ఐదేళ్లుగా స్తంభించిన నిర్మాణ పనులు తిరిగి పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నుంచి రాజధాని నగర పరిధిలోని గ్రామాల్లో రహదారులు, ముఖ్యమైన కట్టడాలు, నిర్మాణాల వెంబడి ఉన్న ముళ్ల కంపలను, ముళ్ల చెట్లను పొక్లెయిన్‌లతో తొలగిస్తున్నారు. సుమారు 70కి పైగా జేసీబీలు రాత్రి, పగలు తేడా లేకుండా రాజధానిలో పనులు చేస్తున్నాయి. సీఆర్డీఏ అధికారులు వాటిని పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 12న ఎన్టీఆర్ జిల్లా గన్నవరం సమీపంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తరువాత తరచూ అమరావతిలోని వెలగపూడి సచివాలయానికి ఆయన వచ్చి వెళుంటారు. ఈ నేపథ్యంలో రాజధానిలో ఉన్న ముళ్ల కంపలను తొలగించాలని సీఆర్డీఏ అధికారులు నిర్ణయం తీసుకొని జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. ప్రధానంగా అనుసంధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేస్తున్నారు. ఆ తరువాత రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లు, సీఆర్డీఏ ఆధీనంలోని భూముల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం తుళ్లూరు, రాయపూడి, హైకోర్టు, సచివాలయం, వెంకటపాలెం, లింగాయపాలెం, నేలపాడు, శాఖమూరు, వెలగపూడి, మందడం, ఉద్దండరాయునిపాలెం తదితర ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయి. వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్న అనంతరం అమరావతిని పాడుబెట్టింది. దీంతో ఈ ప్రాంతమంతా ముళ్ల పొదలతో చిట్టడవిలా మారిపోయింది. ఎవరి ప్లాటు ఎక్కడ ఉందో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొంది. మరోవైపు రాయపూడి వద్ద ఉన్న సీఆర్డీఏ జోనల్ కార్యాలయం, తుళ్లూరు సమీపంలోని ఫోరెన్సిక్ ల్యాబ్ భవనాల నిర్మాణం పనుల్లో కూడా వేగం పెరిగింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత రాజధాని గుత్తేదారు సంస్థలతో సమీక్ష నిర్వహించి నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది.

# విజయాలు 'రా మోజీ'హుజూర్!

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

తొలి అడుగు ఇలా...

1961లో వివాహానంతరం, సతీమణి రమాదేవితో కలసి రామోజీరావు దేశ రాజధానికి మకాం మార్చారు. దక్షిణ దిల్లీ కరోల్‌బాగ్‌లో నివసించారు. దిల్లీలో ఆర్టిస్టుగా.. తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కృషి ఉంటే ఘన ఫలితాలు తథ్యమనే నమ్మకం కుదిరింది. నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. వ్యాపార దక్షత పెరిగింది. ముఖ్య విషయాలలో స్పష్టత వచ్చింది. నిరంతర అధ్యయనం, నిశిత పరిశీలనతో ప్రజాహిత వ్యాపారం చేపట్టాలని రామోజీ భావించారు. తను చేసే పని పదిమందికీ ప్రయోజకంగా ఉండాలని అభిలషించారు. 1962లో పెద్దకుమారుడు కిరణ్ పుట్టిన తరువాత ఓ నిర్ణయానికి వచ్చారు. అదే ఏడాది రామోజీ దిల్లీలో ఉద్యోగపర్వం ముగించారు. వ్యాపార రంగ ప్రవేశానికి మార్గం నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు..

**విజయానికి మార్గదర్శి**

రామోజీరావు వ్యాపార ప్రస్థానంలో తొలి అడుగు.. మార్గదర్శి చిట్‌ఫండ్స్! 1962లో నమ్మకమే పెట్టుబడిగా, విశ్వసనీయతే ఆలంబనగా ఏర్పాటైంది సంస్థ. మార్గదర్శి తోడుంటే.. ఆనందం మీ వెంటే... అనే నినాదం తర్వాత కాలంలో లక్షలాది ఖాతాదారులకు తారకమంత్రమైంది. చిట్‌ఫండ్ వ్యాపారం అంటే అదేదో ఆడవారి వ్యవహారం అని భావించిన రోజుల్లో... రామోజీరావు పట్టుదలతో వసూళ్లు, చెల్లింపుల్లో కచ్చితత్వంతో ముందుకు సాగారు. ఖాతాదారుల్లో విశ్వాసం ఏర్పడింది. సిబ్బంది క్రమశిక్షణ, అంకిత భావం, యాజమాన్య విశ్వసనీయత కారణంగా మార్గదర్శి శరవేగంగా అభివృద్ధి చెందింది. ఆర్థిక క్రమశిక్షణ, అంకితభావం, విశ్వసనీయత.. ఈ మూడూ మార్గదర్శికి మూడు మంత్రాక్షరాలు! అవే మార్గదర్శిని దేశంలోనే అగ్రశ్రేణి చిట్‌ఫండ్ సంస్థగా నిలిపాయి. 60 ఏళ్ల ప్రస్థానంలో 60లక్షల మంది ఖాతాదారులకు సేవలు అందించే ఘనత దక్కేలా చేశాయి. అదే స్ఫూర్తితో.. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాల్లో 113 శాఖలు, 3లక్షలకు పైగా ఖాతాదారులు, 4వేల మందికిపైగా ఉద్యోగులు, 18వేలకుపైగా ఏజెంట్లతో విలువలకు కట్టుబడి ముందుకు సాగుతోంది మార్గదర్శి..

**రైతుబిడ్డగా రుణం తీర్చుకోవాలని..**

మార్గదర్శితో విజయయాత్రలో తొలి అడుగుపడినా... ఆయన ఏనాడూ మూలాలను మరచిపోలేదు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి.. రైతుల కష్టాల్ని చూస్తూ పెరిగిన ఆయన.. సాగుబడికి తనవంతు సాయం చేయాలని సంకల్పించారు. ఆ బలమైన ఆలోచన నుంచి పుట్టుకొచ్చిందే.. అన్నదాత! 1969లో మీడియా రంగంలో తొలి అడుగువేస్తూ.. అన్నదాత పత్రికను ప్రారంభించారు రామోజీరావు. రైతుల కోసం ప్రత్యేకంగా ఓ పత్రిక పెట్టడం సంచలనం! అలాంటి సాహసానికి ఒడిగట్టిన రామోజీ... వ్యవసాయ వైజ్ఞానిక కేంద్రాలకు, కర్షకులకు మధ్య తిరుగులేని వారధిని నిర్మించారు.

**తెలుగునాట నవోదయం**

ఆంధ్రావనిలో దినపత్రికకు సరికొత్త నిర్వచనం ఇచ్చిన ఘనత రామోజీరావుదే! తెలుగు పత్రికా ప్రపంచంలో నవశకానికి నాంది ఆయన ఆరంభించిన ఈనాడు! 1974 ఆగస్టు 10న విశాఖ సాగరతీరంలో రామోజీరావు ప్రారంభించిన ఈనాడు దినపత్రిక తెలుగు నాట ఓ సంచలనం! అణువణువు కొత్తదనంతో, ప్రజల పక్షాన అక్షరయుద్ధంగా ఆరంభమై... 4 ఏళ్లలోనే పాఠకుల మానసపుత్రికగా ఎదిగింది. ప్రాంతీయ దినపత్రికల చరిత్రలో కొత్త ఒరవడి సృష్టించింది. ఈనాడు వార్తాపత్రిక డోర్ డెలివరీ విధానం అప్పట్లో ఓ సంచలనం. అప్పటివరకు వార్తాపత్రిక కావాలంటే ఎవరైనా దుకాణానికి వెళ్లి తెచ్చుకోవాల్సిందే. మారుమూల ప్రాంతాలవారైతే పేపర్ కోసం ఆ రోజు సాయంత్రం వరకో, మరుసటి రోజు ఉదయం వరకో వేచి చూడాల్సిందే! అలాంటి ఇబ్బంది లేకుండా రోజూ సూర్యోదయానికి ముందే ఈనాడు పత్రిక ఇంటికి చేరేలా సరికొత్త వ్యవస్థను సృష్టించారు రామోజీరావు. తర్వాతికాలంలో ఇతర వార్తాపత్రికలూ ఇదే విధానాన్ని అవలంబించడం ప్రారంభించాయి. తనచుట్టూ జరిగే చిన్నచిన్న ఘటనల్ని సైతం తెలుసుకునేందుకు వీలు కల్పించాలన్న అభిమతంతో జిల్లా సంచికలు తీసుకువచ్చారు రామోజీ! తర్వాతికాలంలో వాటిలో నియోజకవర్గ పేజీల్ని ప్రవేశపెట్టి స్థానిక వార్తలకు మరింత పెద్దపీట వేశారు. అవినీతి పాలకుల చీకటి లెక్కలు బయటపెట్టే బ్రహ్మాస్త్రంగా సమాచార హక్కు చట్టాన్ని ఎలా వాడుకోవచ్చో 'ఈనాడు ముందడుగు' ద్వారా సామాన్యులకు తెలియ చెప్పారు. స్వచ్ఛభారత్, సుజలాం సుఫలాం అంటూ పరిశుభ్రత కోసం, జలసంరక్షణ కోసం ఊరూవాడను ఏకం చేశారు. ఇలా ఐదు దశాబ్దాలుగా ప్రతి ఉదయం లక్షల మంది పాఠకుల్ని పలకరిస్తూ.. వార్తా, విజ్ఞాన, వినోదాలతో అలరించటమేగాకుండా... ఎన్నో ప్రజాఉద్యమాలకు ఈనాడును సారథిగా నిలబెట్టారు రామోజీరావు. ఈ విజయయాత్రలో ఈనాడుతోపాటు కీలక మైలురాళ్లుగా నిలిచాయి సితార సినీపత్రిక.., చతుర, విపుల సాహితీ పత్రికలు! ప్రపంచ సాహిత్యంలోని అత్యుత్తమ కథాసాహిత్యాన్ని విపుల ద్వారా తెలుగు పాఠకులకు చేరువ చేశారు.

**రుచితో బంధం-ప్రియా**

రామోజీ ఆలోచనల విలక్షణతకు నిదర్శనం... ప్రియాఫుడ్స్! 1980 ఫిబ్రవరిలో ఆయన ఈ సంస్థ ద్వారా భారతీయ సంప్రదాయ వంటకాల రుచుల్ని దేశదేశాలకూ పరిచయం చేశారు. పచ్చళ్ల నుంచి చిరుతిండ్ల వరకు.. వందల రకాల ఉత్పత్తులతో, అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో అసంఖ్యాక ప్రజానీకం ఆదరణ పొందింది ప్రియా ఫుడ్స్! ఆహార ఉత్పత్తుల రంగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక పురస్కారాలు దక్కించుకుంది. ఇదే రీతిలో రామోజీరావు ప్రారంభించిన డాల్ఫిన్ హోటల్స్ ఆతిథ్య రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది.

**ట్రెండ్ సెట్టర్... ఈటీవీ!**

టీవీ అంటే దూరదర్శన్ అని మాత్రమే తెలిసిన రోజుల్లో.. ఈటీవీతో బుల్లితెర అద్భుతాన్ని సృష్టించారు రామోజీరావు. 1995 ఆగస్టులో తెలుగు ప్రేక్షకుల కోసం ప్రారంభమైన ఈటీవీని, అనతికాలంలోనే జాతీయస్థాయి నెట్‌వర్క్‌గా విస్తరించారు. ప్రాంతీయ భాషా ఛానళ్లకు కొత్త అర్థం చెప్పారు. తెలుగు రాష్ట్రాల కోసం ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఛానళ్లను ప్రారంభించి విశ్వసనీయ సమాచార వేదికలుగా తీర్చిదిద్దారు. ఈటీవీ ప్లస్, ఈటీవీ సినిమా, ఈటీవీ అభిరుచి, ఈటీవీ లైఫ్, ఈటీవీ బాలభారత్.. కొంతకాలానికి ఆ కీర్తికిరీటంలో చేరాయి. తెలుగు పత్రికా రంగంలో ఈనాడు సరికొత్త ఒరవడి సృష్టిస్తే.. బుల్లితెర విషయంలో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది ఈటీవీ. వినోదాత్మక, విజ్ఞానదాయక కార్యక్రమాలతో ఆబాలగోపాలాన్ని అలరిస్తోంది. 'పాడుతా.. తీయగా' అంటూ ప్రేక్షకులపై సుమధుర సంగీతజల్లు కురిపించినా, టాలీవుడ్ క్లాసిక్ మూవీస్‌తో సినీ ప్రేమికుల్ని కట్టిపడేసినా, ఖతర్నాక్ కామెడీ షో అంటూ ఇంటింటా జబర్దస్త్ నవ్వులు పూయించినా.. ఈటీవీకి మాత్రమే సాధ్యం అనేలా సత్తాచాటింది.

**సినీ మంత్రనగరి... ఆర్ఎఫ్‌సీ**

రామోజీరావు కన్న ఓ కల.. భారతీయ చలనచిత్ర రంగం స్థాయిని నూతన శిఖరాలకు చేర్చింది. ఆయన నిర్మించిన రామోజీ ఫిలిం సిటీ.. యావత్ సినీజగత్తు హైదరాబాద్ వైపు చూసేలా చేసింది. చలనచిత్ర నిర్మాణానికి సంబంధించిన సకల సేవల్ని ఒకేచోట అందిస్తూ.. రామోజీరావు నిర్మించిన ఫిల్మ్‌సిటీ ప్రపంచంలోనే అతిపెద్దదిగా గిన్నిస్ రికార్డు సాధించింది. సువిశాల ప్రాంగణం.. ముగ్ధమనోహరమైన ఉద్యానవనాలు.. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం.. మయసభను తలపించే సెట్టింగులు కలిగిన రామోజీ ఫిల్మ్‌సిటీ.. సినిమాల చిత్రీకరణకు వేదికవ్వడమే కాక... దేశంలోనే అత్యంత ప్రజాదరణగల పర్యటక కేంద్రంగా వర్ధిల్లుతోంది.

**పద్మవిభూషణుడు...**

మీడియాలో రామోజీరావు చేసిన ప్రతి ప్రయోగం వినూత్నమే. అందుకే అనేక పదవులు, పురస్కారాలు ఆయన్ను వరించాయి. 1987 ఏప్రిల్‌లో ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు రామోజీరావు. పత్రికాస్వేచ్ఛ అణచివేతకు అప్పటి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించడంలో కీలకపాత్ర పోషించారు. పాత్రికేయ రంగంలో సేవలకు గుర్తింపుగా బీడీ గోయెంకా, యుధ్‌వీర్ పురస్కారాలు అందుకున్నారు. 1986లో ఆంధ్రవిశ్వ కళా పరిషత్... ఆయనను డాక్టర్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీతో గౌరవించింది. 1989 మార్చిలో తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం.. 2015 సెప్టెంబర్‌లో ఒడిశాలోని శ్రీశ్రీ విశ్వవిద్యాలయం రామోజీరావును గౌరవ డాక్టరేట్‌లతో సత్కరించాయి. 1982లో జమీన్ రైతు రామానాయుడు అవార్డు, పత్రిక ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి చేసిన కృషికిగాను 1992లో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అవార్డు, 2013లో ఉర్దూ భాషరీ వికాస పురస్కారం దక్కాయి. 2016లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించడం ఆ సాటిలేని కృషీవలుడికి లభించిన సముచితమైన గౌరవం!

**రామయ్య టు రామోజీ**

నాటి మద్రాసు రాష్ట్రంలో రాజకీయంగా చైతన్యవంతమైన కృష్ణా తీరంలోని గుడివాడ పట్టణం. దాని సమీపంలో ఓ పచ్చని పల్లెటూరు పెదపారుపూడి. అక్కడ ఓ వెచ్చని మమతల గూడు చెరుకూరి వెంకట సుబ్బారావు, సుబ్బమ్మగారిల్లు. 1936వ సంవత్సరం. నవంబర్ 16. పెద్ద అక్షరాలతో రాసుకోవాల్సిన తేదీ. ఆ దంపతుల ఇంట వరాల బిడ్డ రామయ్య పుట్టిన రోజు అది. ఇద్దరు అక్కలు రాజ్యలక్ష్మి, రంగనాయకమ్మ తర్వాత ఎన్నో ఏళ్లకు జన్మించిన గారాల బిడ్డ. తాతయ్య పేరు రామయ్యనే ఆ చిన్నారికి పెట్టారు. కానీ బాల రామయ్య ఘటికుడు, ఆధునికుడు. బడిలో మాస్టారుకు తన పేరు రామోజీరావు అని చెప్పాడు. అలా రామయ్య రామోజీరావు అయ్యారు. ఇంట్లో అంతా ఆశ్చర్యపోయారు. బాలుని ప్రతిభకు మురిసిపోయారు. తన పేరు తనే పెట్టుకున్న రామోజీలో విలక్షణత, సృజనాత్మకత నాడే మొగ్గతొడిగాయి.

**ఊరే ప్రేరణగా...**

పెదపారుపూడి.. అటు కోవెల గంటల సవ్వడి, దైవ స్తోత్రాలు. ఇటు పక్షుల ధ్వనులు. మరోదిశగా.. పచ్చటి పంటచేలు, చెరువు ఒడ్డు. రామోజీ ప్రకృతి ప్రేమకు, కళాత్మక ఆలోచనలకు పల్లె కాన్వాసుగా నిలిచింది. చిత్రకారుడు కావడానికి నేపథ్యమైంది. భవిష్యత్తు దర్శనం చేసింది. ప్రాథమిక విద్య పూర్తయ్యాక.. పైచదువులకు రామోజీ గుడివాడ వెళ్లారు. మునిసిపల్ స్కూల్లో... 8వ తరగతిలో చేరారు. 11వ తరగతికి సమమైన అప్పటి సిక్స్త్ ఫామ్ చదివారు. రామోజీకి చదువు కంటే, కళలు, రాజకీయాలపై ఆసక్తి మిన్న. మాటల్లో నిశిత దృష్టి, సునిశిత పరిశీలన కనపడేవి. వ్యాపారంలో అనుకరణలు వద్దని, సొంత ఒరవడే శ్రేయస్కరమని చెప్పేవారు. ఇందుకే కావచ్చు. రామోజీరావు ప్రారంభించిన ప్రతి వ్యాపారంలో ఓ నవ్యత, వైవిధ్యం కనపడతాయి..

**కమ్యూనిజం- గాంధీయిజం**

1951లో రామోజీ హైస్కూల్ చదువు ముగిసింది. గుడివాడ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం అక్కడే బీఎస్సీ పూర్తయింది. చదువుకునే రోజుల్లో రామోజీరావు కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడు. చండ్ర రాజేశ్వరరావు, సుందరయ్య ఆయనకు ఆరాధ్య నేతలు. అనంతరం ఆయన సత్యాగ్రహ సిద్ధాంతకర్త, ప్రజాధన పరిరక్షణకు ఉద్దేశించిన ధర్మ కర్తృత్వ సిద్ధాంత ఆవిష్కర్త మహాత్మాగాంధీ ఆయనపై తీవ్ర ప్రభావం చూపించారు. గాంధీ దళిత జనోద్ధరణ అంటే మరీమరీ ఇష్టం!

**ఆమె పేరూ మారింది..**

1961 ఆగస్టు 19.. రామోజీ జీవితంలో కొత్త మలుపు. పెనమలూరుకు చెందిన తాతినేని రమాదేవితో బెజవాడ కన్యకా పరమేశ్వరి మందిరంలో వివాహం జరిగింది. రమాదేవి అసలు పేరు రమణమ్మ. అది అమ్మమ్మ పేరు. తనపేరు కొంచెం ఆధునికంగా వుండాలని ఆమె అభిలాష. స్కూల్లో చేరినప్పుడు.. తన పేరు రమాదేవిగా రాయించారు. అటు రామయ్య, ఇటు రమణమ్మ తమ పేర్లు మార్చుకోవడం కాకతాళీయమే!



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

ఆదివారం జూన్ 9,2024

## గౌరికుంట తండా వాసులకు చిరు సహాయం. పసునూరి యుగేందర్ రెడ్డి.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండ మల్లేపల్లి మండలంలోగతవారం నుండి కురిసిన వర్షాలకు గౌరికుంట తండాలో కొన్ని నివాసాలు నీట మునిగిన సమాచారం తెలుసుకొన్న జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి గౌరి కుంట తండాలో నీట మునిగిన కుటుంబాలకు తన వంతు సహాయంగా తండావాసులకు బియ్యంను కొన్ని కుటుంబాలకు అందించడం జరిగింది. ఇంకా సహాయం కూడా చేస్తానని కూడా తండావాసులకు మాట ఇవ్వడం జరిగింది తన వంతు సహాయంగా వరదలు రాకుండా తండాలో కొన్ని మరమ్మతులు చేయిస్తానని తండవాసులకు తెలియజేయడం జరిగింది.

## ఈనాడు గ్రూపుల సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి పట్ల దిబ్భాంతి

**వ్యక్తం చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ**

**సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



అక్షర విజేత నేలకొండపల్లి
ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి … మీడియా రంగంలో విలువలతో కూడిన నూతన ఒరవడికి, ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు రామోజీరావు అని గుర్తుచేసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి…
ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు
మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు
ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## గ్రూప్ - 1 పరీక్షలకు పాటిష్టమైన బందోబస్త్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా కట్టుదిట్టమైన బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఇట్టి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వికారాబాద్, తాండూర్,పరిగి, యాలాల్ లలో మొత్తం 13 గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 5468 మంది అభ్యర్థులు ఉన్నారని, పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి ఆటంకాలు కల్గకుండా కట్టుదిట్టంగా బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందనీ, ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా గుమికూడి ఉండవద్దనీ అన్నారు.ఇట్టి విషయం పైన పోలీస్ అధికారులకు సహకరించాలని, అభ్యర్థులకు ట్రాఫిక్ లేదా ఇతర ఏదైనా ఇబ్బంది ఉంటే డైల్ 100 కి కాల్ చేసి పోలీస్ అధికారుల సహాయం తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ముగిసిన అంబలి పంపిణీ...



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ బస్ స్టాప్ వద్ద అంబలి పంపిణీ 41 రోజులుగా కొనసాగు తున్నది వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి రహదారి పై వెళ్ళే వారికీ పనుల నిమిత్తం ఉపాధి హామీ పనులకు వెళ్ళే వారికి దేవార వినోద్ గత 6 సంవత్సరాలుగా అంబలి పంపిణి కార్యక్రమాన్ని చెప్పట్టారు వాతావరణం కాస్త చల్లబడడంతో అంబలి పంపిణీ కార్యక్రమన్ని ముగిస్తునట్లు తెలియజేసారు

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో దశ తిరిగిన కాంగ్రెస్ ఉప ముఖ్యమంత్రి

## బట్టి పాదయాత్ర తో కాంగ్రెస్ సరికొత్త చరిత్ర

**పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో దశ తిరిగిన కాంగ్రెస్**

**భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ సరికొత్త చరిత్ర**

**మొత్తం 36 శాసనసభ నియోజకవర్గాల్లో పాదయాత్ర**

**25 అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపు**

**పాదయాత్ర సాగిన 6 లోక్ సభస్థానాల్లో హస్తం జయకేతనం**

**రాష్ట్ర కాంగ్రెస్ చుక్కానిగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి భట్టి**





అక్షర విజేత నేలకొండపల్లి
సీఎల్పీ నాయకుడిగా భట్టి విక్రమార్క చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దశదిశను మార్చేసింది. అప్పటి వరకూ స్థబ్దుగా ఉన్న కాంగ్రెస్.. ఒక్కసారిగా జూలు విదుల్చుకుని కదన రంగంలోకి దూకి… కేసీఆర్ ప్రభుత్వాన్ని నిట్టనిలువునా కూల్చేసింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొత్తంగా 36 నియోజకవర్గాల్లో సాగితే.. అందులో 25 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ జయకేతం ఎగరేసింది. తరువాత 6 నెలలకు జరిగిన సార్వత్రిక లోక్ సభ ఎన్నికల్లోనూ పాదయాత్ర జరిగిన అన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరేసింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జరిగిన ఖానాపూర్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, ధర్మపురి, పెద్దపల్లి, హుస్నాబాద్, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, జెడ్జెర్ల, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, దేవరకొండ, నాగార్జున సాగర్, నల్గొండ, నకిరేకల్, కోదాడ, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లు, అలాగే లోక్ సభ నియోజకవర్గాలైన పెద్దపల్లి, వరంగల్, భువనగిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, ఖమ్మంలో కాంగ్రెస్ జయబావుటా ఎగరేసింది.
కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు.. పదేళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని సైతం చక్కదిద్దే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. వేల కోట్ల ఆర్థిక లోటును అధిగమిస్తూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల రూపంలో రూ.26,374 కోట్లను చెల్లించారు. అంతేకాక.. ఒక వైపు అప్పులు, వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. రైతు భరోసాకు రూ.5,575 కోట్లు, చేయూత పేరుతో ఇస్తున్న పింఛన్లకు రూ.3840 కోట్లు, ఇలా అన్నింటికి కలిపి ఈ నాలుగు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 66,507 కోట్లను వెచ్చించారు. ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్ర కాంగ్రెస్ ను ముందుండి నడిపించిన.. భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక, విద్యుత్ శాఖల సారథిగా.. వాటిని అంతే సమర్థవంతంగా నడిపిస్తూ.. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

## గంగాడి మోహన్ రెడ్డి సారధ్యంలో లెనిన్ నగర్ గ్రామ యువత బిజెపిలో చేరులిక





అక్షర విజేత, కొమురవెల్లి:
భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో శనివారం రోజున జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి సారధ్యంలో కొమురవెల్లి మండలంలోని లెనిన్ నగర్ గ్రామానికి చెందిన యువకులు దాసరి బాబు, రాకం రాజు, దాసరి శ్రీకాంత్, వంశీ, రాము, ములుగు మధు కొమురవెల్లి గ్రామానికి చెందిన పబ్బోజు రాజు, కొమురవెల్లి మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు ఆధ్వర్యంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ త్వరితగతిన ప్రజల విశ్వాసం కోల్పోయిన తరుణంలో స్థానిక ప్రజలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జనగామ అసెంబ్లీ కన్వీనర్ దంద్యాల లక్ష్మారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఈర్రి ఉమాసురేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంగ శివారెడ్డి, మర్రిముచ్చల బూత్ అధ్యక్షులు మూటకోడూరు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి యువకుడు మృతి.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన.... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య...



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన బోయ రాజు వ్యవసాయ పొలంలో పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో శుక్రవారం సాయంత్రం సమయంలో ఈదురుగాలు,వర్షం కి పిడుగు పడి యువ రైతు బోయ రాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య. మృతినికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు... వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వ పరంగా అదుకుంటామని భరోసా ఇచ్చారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, మాజీ సర్పంచ్ భీమన్న యాదవ్, పరుశరాము,హరికృష్ణ, ఖాజా తదితరులు ఉన్నారు

## సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల పెంపుకై చలో కమిషనర్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**-10న జరిగే చలో సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయం జయప్రదం చేయండి**



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
తెలంగాణ రాష్ట్రంలో సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల రేట్లు క్వింటాల్కు ఎగుమతి దిగుమతి రూ.40/-పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేసారు శనివారం రోజున సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం ఆసిఫాబాద్ మార్కెట్ లో జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ హమాలి కార్మికుల రేట్లు పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న జరిగే చలో సివిల్ సప్లై కమిషనర్ భవన్ కార్యక్రమాన్ని జిల్లాలోని హమాలీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు హమాలీ కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయని దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి హమాలీ కార్మికుల రేట్లు పెంచాలని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు గడిచిన పట్టించుకోవడంలేదని అన్నారు హమాలీ కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా అందించే నిత్యవసర వస్తువులను పేద బడుగు బలహీన వర్గాలకు అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు కానీ హమాలీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీగురిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తుంది తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు హమాలి కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి కార్మికునికి ఈ ఎస్ ఐ పి ఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం 50 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు మహిళా స్వీపర్లకు నెలకు రూ.10వేలు వేతనాలు ఇవ్వాలని హమాలీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తోపాటు దత్తు దింకర్ శంకర్ సుధాకర్ రాజన్న సందీప్ లు పాల్గొన్నారు



విజేత
ఆదివారం జూన్ 9,2024
అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION


## యువతి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ ఏరియా లోని న్యూ రైస్ మిల్ గోదాం దగ్గర ఓ యువతి సూపర్ వాస్మోల్ తాగింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న సిర్పూర్ (టి) ఎస్ఐ రమేశ్ ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అనుమతిలేకుండా మూగజీవాలను అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ చట్టాన్ని చేతిలోకి తీసుకొని గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఒక బాధ్యత గల పౌరునిగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.రాబోవు బక్రీద్ పండుగ కార్యక్రమంలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశు సంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో ఆరు చెక్ పోస్ట్ నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో కార్యచరణ సిద్దం చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా సరిహద్దు వరంగల్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి సరిహద్దులతో పాటు జిల్లా అంతటా ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు,గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు, పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వెళుతున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పోలీసు, పశువైద్య డాక్టర్లచే వాహనాల తనిఖీలు చేపట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటారని తెలిపారు, పండగలు పూర్తయ్యేవరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలను మోహరించి జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు,ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిల్లా యంత్రాంగం తో కలిసి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి శాంతిభద్రతలకు సహకరించాలని కమిషనర్ సూచించారు.

## సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు

### చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సరితమ్మ

### జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...

### మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్...



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు అకాల మరణం చెందిన ఆయన చిత్రపటాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ సినిమారంగంలో,మీడియా రంగంలో అనూహ్యమైనటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా రంగానికి,అటు సిని రంగానికి తీరని లోటని జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ పేర్కొన్నారు. 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు....
తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి, తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు.
ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేసిన ఘనత రామోజీరావు కు దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అన్నారు...
కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇసాక్,కౌన్సిలర్ నరహరి గౌడ్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు,నాగ శంకర్,మోహన్ రావు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, యన్ టి ఆర్ జగదీష్,జమ్మిచేడు ఆనంద్, గోపాల్ వర్మ, నంబర్ నర్సింహులు, ఆనంద్ గౌడ్, అర్ కె వెంకటన్న,అచ్చన్న గౌడ్,ఉప్పేరు సుభాస్,చిరు, రాఘవేంద్ర,వడ్డే నర్సింహులు, అనంతపురం రాముడు తదితరులు ఉన్నారు

## కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని 25 లక్షలకు కొనుగోలు చేసిన పర్వటక లక్ష్మారెడ్డి

### కొమురవెల్లి దేవస్థానం పదవిని అమ్మిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

### 4నెలల్లోనే పర్వటక లక్ష్మా రెడ్డి కోట్ల రూపాయలు సంపాదించడని ఇలాంటి వారు కూడా సిపిఎం ని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిక



అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మండల కేంద్రం లో సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం రాంసాగర్ మాజీ సర్పంచ్ తడూరి రవీందర్ అధ్యక్షతనగా జరగగా పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తి రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పర్వటక లక్ష్మరెడ్డి 25 లక్షలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఇచ్చి చైర్మన్ పదవి ని తెచ్చుకొని 4 నెలలు పదవిలో ఉండి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అండదండలతో కోట్ల రూపాయలు సంపాదించుకున్నాడని అలాగే చేర్యాల లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 13 ఎకరాల వెంచర్ ను చేసి. అప్పుడున్న చేర్యాల గ్రామ పంచాయితీకి (ఇప్పుడున్న మున్సిపల్ )సుమారు 3 ఎకరాల భూమి ఇవ్వాల్సింది పోయి కనీసం వెంచర్ యొక్క నిబంధనలు పాటించకుండా తూట్లు కొట్టడని వెంటనే మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ క్రమంలోనే చైర్మన్ ను అడ్డుపెట్టుకొని కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ను నియమించుకొని అధికార అహంకారం తో ఆలయం పరిధిలో ఉన్న ఖరీదైనా భూములను కొల్లాగొడుతూన్నాడని తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ ద్వారా విచారణ జరిపి ఆలయ భూములను కాపాడి దేవాలయ పరిధిలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. వారిపై సిపిఎం పోరాటాలు నిర్వహించి భూములను కాపాడుతుందని 4 నెలలు చైర్మన్ పదవిలో ఉండి కోట్ల రూపాయలు సంపాదించిన నువ్వు కూడా సీపియం పైన మాట్లాడుతున్నావ్ అంటే ఆకాశం పైన ఉమ్మి వేయడమే అని విమర్శించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగా కృష్ణారెడ్డి, అత్తిని శారదా, దాసరి ప్రశాంత్ మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తరి, బక్కెలి బాలకిషన్, నరేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట పట్టణంలో 21 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు





అక్షర విజేత సిద్దిపేట
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల చుట్టూ 360 డిగ్రీ ఆవరణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది పరీక్షా కేంద్రాలకు సమీపంలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది అడిషనల్ డీసీపీలు/02,, ఏసీపీలు/04, సీఐలు /14, ఎస్ఐలు/21, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు/ కానిస్టేబుళ్లు/ మహిళా కానిస్టేబుళ్లు/ హెూంగార్డులు 257, మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 298 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది..3 రూట్ మొబైల్స్, 3 ఎస్కార్ట్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎగ్జామ్స్ పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపి మధు, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు/ సిఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఈనాడు మరియు ఈ టీవీ సంస్థల అధినేత వ్యాపార వేత్త,సిని నిర్మాత అక్షర సూరీడు కీ,శే.శ్రీ రామోజీ రావు ఘన నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ ఈ కార్యక్రమం లో లోకేష్ జక్కన్న,బాలేష్, విశ్వనాధ్ మోహన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ పాతికేళ్ల.హెచ్ రవీందర్.ను పరామర్శించిన ప్రొఫెసర్ కోదండరాం



అక్షర విజేత మందమర్రి
మాతృ వియోగంతో బాధపడుతున్న తెలంగాణ వికాస సమితి రాష్ట్ర నాయకులు, సీనియర్ పాత్రికేయులు హెచ్ రవీందర్ ను శనివారం ఆయన నివాసంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పరామర్శించారు. ముందుగా హెచ్ రవీందర్ మాతృమూర్తి ఈశ్వరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, రవీందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా రవీందర్ స్వయంగా రచించి, విడుదల చేసిన అమ్మ నాన్న యాదిలో సముద్రమంత మనుషులు పుస్తకాన్ని కోదండరామ్ కు అందజేశారు.
ఈకార్యక్రమంలో హెచ్ రవీందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గత రికార్డులు బద్దలు కొట్టిన ప్రత్తిపాటి

### అభినందనలు తెలిపిన విద్యా సంఘం సభ్యులు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట :: జరిగిన ఎన్నికల్లో 32 వేల పైచిలుకు మెజారిటీ సాధించి గత రికార్డులను బద్దలు కొట్టిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తేళ్ళ సుబ్బారావు, బేతంచర్ల రామకోటేశ్వరావు, తెదేపా యువజన విభాగం నాయకులు ఖదీర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు

## 6 సెల్ ఫోన్ లను రికవరీ చేసిన పోలీసులు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి 6సెల్ ఫోన్ లను రికవరీ చేసి ఈరోజు చిలకలూరిపేట అర్బన్ పి.యస్ ఇన్స్పెక్టర్ అయిన పి.రమేష్ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు అప్పగించడమైనది.

## జంపాని పోతురాజుకు నివాళులర్పించిన

### చిలకలూరిపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు

### పత్తిపాటి పుల్లారావు సతీమణి పత్తిపాటి వెంకట కుమారి



అక్షర విజేత గణపవరం

గణపవరం గ్రామంలో జంపాని వెంకటరత్నం సుబ్బారావు తండ్రి జంపాని పోతురాజు సంవత్సరికం సందర్భంగా అక్కడికి విచ్చేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన చిలకలూరిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి

## కే సాయి బాబును పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కే సాయిబాబును ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని కొమ్మినేని వైద్యులు డాక్టర్ కొమ్మినేని వీరశంకర్రావుని అడిగి తెలుసుకున్నారు.

## ప్రజలకు మైనర్ డ్రైవింగ్,రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పన.. గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి

### ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు





అక్షర విజేత గజ్వేల్ :- గజ్వేల్ ఎన్సీసి విద్యార్థులకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాయ్స్ హబ్ ఆడిటోరియంలో మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి, రోడ్డు నిబంధనల గురించి గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళిఅవగాహన కల్పించారు.

గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైన డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.

మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.

జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, విత్ అవుట్ సీట్ బెల్ట్, విత్ అవుట్ హెల్మెట్, విత్ అవుట్ డ్రైవింగ్ లైసెన్స్, ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మరియు నిబంధనలు ఎలా పాటించాలి అనే అంశంపై చట్టాలు జరిమానాలు లపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎన్సిసి కోఆర్డినేటర్ సుదీర్, మేజర్ రాంహారి, సుబేదార్ బాచిట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట ప్రియాంక కాలనీలో మురికి కాలువల దుర్గంధం.

### పట్టించుకోని పంచాయతీ అధికారులు







అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రియాంక కాలనీ తో పాటు పలు కాలనీలలో పారిశుధ్య లోపం తో విధులు కంపు కొడుతున్నాయి.. ఈ విషయంపై పంచాయతీ అధికార్లకు ఎన్నిసార్లు ప్రజలు వివరించినా... పరిస్థితిలో మార్పు కనబడటం లేదు.. ప్రియాంక కాలనీ తో పాటు పలు కాలనీలో చెత్త పేరుకుపోయి విధులు దుర్ఘందంగా మారాయి.. గత కొన్ని నెలలుగా మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త వల్ల కొద్దిపాటి వర్షానికే మురికి కాలువలు నిండి మురికి నీరు రోడ్లపై కి ఇండ్లలోకి వస్తున్నాయి, అటువైపు వెళ్దామంటే ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి పైగా వర్షాకాలం మొదలు కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు సమస్యను తీవ్రతను గుర్తించి మోరీలలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి డంపింగ్ యార్డుకు తరలించ గలరని కాలనీలవాసులు కోరుతున్నారు.

## నేటి నుంచి మృగశిర కార్తీ ప్రారంభ



అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో రోహిణి కార్తెలో విపరీతమైన ఎండలకు తట్టుకోలేక ప్రజలు నానా తంటాలు పడ్డారు.ఈ రోహిణి కార్తె నేటితో ముగిసింది. ముంగిళ్ళు చల్లబరిచే మృగశిర కార్తె నేటి నుండి ప్రారంభమైంది.ఈ మృగశిర కార్తెలో అధికంగా వర్షాలు పడి పంటలు బాగా పండుతాయని ప్రజల నమ్మకం.ఈ కార్తె ప్రవేశం వర్షాకాలం ఆరంభానికి సూచనగా రైతులు భావిస్తారు.ఈ కార్తెలో వచ్చే నైరుతి రుతుపవనాలతో వాతావరణం చల్లబడి వేడి నుంచి ప్రజలకు ఉపశమనం లభిస్తుంది.మృగశిర కార్తె ప్రారంభం రోజు ప్రజలు ఇంగువ బెల్లం కలిపి తింటారు.ఇంగువ శరీరంలోని వేడి ఉష్ణాన్ని ప్రేరేపించి వర్షాకాలంలో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ఉంటారని పెద్దలు చెబుతారు.అదేవిధంగా మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఎలాంటి వ్యాధులు రావని ప్రజలు నమ్మకం.ఇందుకోసం రామాయంపేట పట్టణంలో సిద్దిపేట చౌరస్తాలో సీతయ్య గుడి సమీపంలో చేపల విక్రయదారులు అమ్మకాలు జోరుగా చేపట్టారు.ఈ చేపల కోసం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తండుపతండాలుగా తరలివచ్చారు.మృగశిర కార్తె సందర్భంగా చేపల విక్రయదారులు వివిధ ప్రాంతాల నుండి చేపలు తీసుకొచ్చి మండలంలోని వివిధ గ్రామాల ప్రధాన కూడళ్ల వద్ద రౌట చేపలు,బంగారు తీగలు కిలోకు 150 నుండి 200 వరకు బొచ్చ చేపలు కిలోకు 100 నుండి 150 వరకు కొర్రమీను చేపలు 400 నుండి 500 వరకు భారీగా విక్రయించారు.

## దూలపల్లి గ్రామంలో తుమార్ చెరువు ఆక్రమణ మరియు తూము కాలువల ఆక్రమణల పై కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కొంపల్లి మున్సిపాలిటీలోని దూలపల్లి గ్రామంలో తుమార్ చెరువు ఆక్రమణ మరియు తూము కాలువల ఆక్రమణ గురించి దూలపల్లి గ్రామస్తులు సంప్రదించగా నేడు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి పరిశీలించి వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేయించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక చెరువులు,కుంటలను నామరూపాలు లేకుండా చేసి ఎన్నో కాలనీలను నీట మునిగేలా చేశారని,కాంగ్రెస్ ప్రజాపాలనలో నేడు ప్రతి చెరువును,కుంటను కాపాడి ప్రజలకు వరద ముంపు లేకుండా చూస్తూ భూగర్భ వనరులను కాపాడే బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు.చెరువులు కుంటలను కబ్జాలు చేసేవారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,దూలపల్లి కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్,పిఏసిఎస్ ఛైర్మన్ నరేందర్ రాజు, పిఏసిఎస్ డైరెక్టర్ దప్పు నరేందర్, మరియు దూలపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం తీరని లోటు



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలంలోని సమావేశం లో ఈ టివి ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మరణం రెండు తెలుగు రాష్ట్రలకు తీరని లోటుఅని ఈనాడు దిన పత్రికను స్థాపించి అతీతక్కువ సమయంలోనే పాటకుల హృదయాలను అయన గెలుచుకున్నారని చలనచిత్ర రంగంలోనూ ఎంతో మంది కళాకారులను చిత్ర రంగానికి పరిచయం చేసారని అయన నిర్మించిన రామోజీ ఫిలిం సిటీ ఒక అద్భుతం అని ప్రపంచ దేశాలకు గుర్తుండి పోయే నగరంగా తీర్చి దిద్దాడని అయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్కా కృష్ణ మూర్తి గాజుల గుండప్ప సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు




## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సతీష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.



అక్షర విజేత. మెదక్

మెదక్ జిల్లా మెదక్ నియోజకవర్గంలోని ఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సతీష్ ను కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ఖర్చులు తప్పకుండా వచ్చే విధంగా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరశురామ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ముసుగులో గీకురు రవీందర్ అర్థరహిత మాటలు మాట్లాడడం మానుకోవాలి: చిగురుమామిడి బీజేపీ నాయకులు



అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దస్ సతీష్ ఆద్వర్యంలో శనివారం మండల కేంద్రం లో పత్రిక సమావేశం ఏర్పాటచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిగురుమామిడి మండల జెడ్పిటిసి గీకురు రవీందర్ కు కాంగ్రెస్ పార్టీ లో సరైన స్థానం గుర్తింపు ఇవ్వకపోవడం తో బీసీ సంఘం ముసుగుతో రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. బీసీల న్యాయమైన డిమాండ్స్, హక్కుల గురించి బీసీ సంఘం నుండి మాట్లాడాలి కానీ బీసీ కండువా కప్పుకొని స్థాయికి మించి అనవసరమైన విషయాలు మాట్లాడడం సిగ్గుచేటనీ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల రిజర్వేషన్ 4 శాతం తగ్గించి మైనారిటీలకు కేటాయిస్తామన్నప్పుడు కనీసం నోరు మెదపనీ గీకురు రవీందర్ అలాంటి వ్యక్తి బీసీ ల గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉందన్నారు.అదే విధంగా బీజేపీ మండల అద్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ లు మాట్లాడుతూ స్థానిక జడ్పిటిసి గీకీరు రవీందర్ నిన్న ప్రేస్ మెట్ లో మాట్లాడిన మాటలను మండల పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు.బీసీ సంఘం అంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి బీసీలకు రావాల్సిన నిధులు,హక్కుల గురించి మాట్లాడాలి అంతే కానీ స్థాయికి మించి మాట్లాడం మంచిది కాదని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభికారంలోకి వస్తె బీసీ ముఖ్యమంత్రిని చేస్తాం అని మోదీ స్పష్టంగా ప్రకటన చేశారు అప్పుడు కనీసం స్పందన లేదు.దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం పని చేసింది మోదీ ప్రభుత్వం అదే విధంగా ఎస్సీ ల అభ్యున్నతి కోసం వర్గీకరణ చేపడతాం అని తెలంగాణ రాష్ట్రము నుండే చెప్పారన్నారు,రాబోయే కాలంలో కూడా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుంది మోదీ ప్రభుత్వం,వీటన్నింటినీ జీర్ణించుకోలేని జడ్పిటిసి గికురు రవీందర్ మరోసారి స్థాయికి మించి మాట్లాడిన బీసీ సంఘం పెరు చెప్పుకొని అర్థరహిత మాటలు మాట్లాడిన సహించేది లేదని భారతీయ జనతా పార్టీ తరుపున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,ఓబీసీ మోర్చ మండల ఉపాధ్యక్షులు గట్టు ఎల్లయ్య,మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్,బిజెపి నాయకులు బుజ్జన్న,పెండ్యాల రాజేందర్,నిమ్మ రమాకాంత్ రెడ్డి , నరేందర్ రెడ్డి,రాకేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు..

## అలుపెరుగని అక్షర యోధుడు రామోజీరావు..

**-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్కాల సమ్మయ్య గౌడ్, వేముల మహేందర్ గౌడ్**

**-ఈనాడు చైర్మన్ రామోజీకి నివాళులు**

**-అక్షర యాత్రికులకు ఆదర్శమని ప్రశంస**

అక్షర విజేత న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి..

సాధారణ వ్యక్తిగా జీవితాన్ని మొదలుపెట్టి అక్షర యోధుడిగా అలుపెరుగని యాత్ర చేసి చరిత్ర సృష్టించిన యోధుడు ఈనాడు గ్రూప్స్ చైర్మన్ రామోజీరావు..అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్కాల సమ్మయ్య గౌడ్, వేముల మహేందర్ గౌడ్ కొనియాడారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. దివంగతులైన రామోజీరావుకు వారు ఘన నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా రామోజీ రావు గురించి మాట్లాడారు. 70వ దశకంలో ఒక ఆదర్శంతో పత్రికను స్థాపించిన రామోజీరావు ఎన్ని విమర్శలు వచ్చినా..ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని వీడకుండా పత్రికను ఆదర్శవంతంగా ముందుకు నడిపారని కొనియాడారు. కొందరు రాజకీయ నాయకులకు నచ్చిన, నచ్చకపోయినా ఆయన తన పంథా వీడకుండా ముందుకు సాగరన్నారు. ఈనాడుతో పాటు ఈటీవీ గ్రూపుల సంస్థ చైర్మన్ గా, మార్గదర్శి, ప్రియా పచ్చళ్ళు వంటివి వెలుగులోకి తెచ్చిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. అలాంటి పత్రిక దిగ్గజం ఈ రోజున కన్నుమూయడం అత్యంత విషాదకరమని వారు పేర్కొన్నారు. ఆ భగవంతుడు రామోజీ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఎక్కడ ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, మొగుళ్ళ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మల భద్రయ్య, మురహరి మనోజ్, యూనియన్ నాయకులు వేముల కిరణ్ గౌడ్, తంగళ్ళపల్లి హరీష్, రాము, చెక్క శ్రీధర్, బుర్ర రమేష్ తదితరులున్నారు.

## రామోజీరావు మృతి పత్రికా మీడియా రంగానికి తీరని లోటు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరుకొండ రాము .

అక్షర విజేత,కొండమల్లేపల్లి.



అక్షర యోధుడు,ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత,తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు ఈనాడు సంస్థలలో దేశవ్యాప్తంగా పత్రికా మీడియా రంగాలలో కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా మీడియా రంగంలో తెలుగు ఖ్యాతిని పెంచారన్నారు మీడియా రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా విలువలతో కూడిన సేవలు అందించారన్నారు అన్నదాత, ప్రియా పచ్చడి, మార్గదర్శి తోడుంటే ఆనందం మీ వెంటే అంటూ ఎన్నో విలువలతో కూడిన వ్యాపారాలు చేసేవారన్నారు రామోజీ ఫిలిం సిటీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందనన్నారు పేపర్ బాయ్ గా, జర్నలిస్టుగా, మీడియా అధిపతులుగా,గొప్ప పారిశ్రామిక వ్యాపారవేత్తగా తమ విలువైన సేవలు తెలుగుజాతికి అందించారన్నారు జర్నలిజంలో ఒక శిఖరం నేలకొరిగిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు పత్రిక మీడియా సోదరులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మొక్కులు చెల్లించుకున్న తెలుగుదేశం నాయకులు

అక్షర విజేత ఎర్రుపాలెం:



కృష్ణాజిల్లా వీరులపాడు మండలం గూడెంమాదవరం గ్రామానికి చెందిన దొండపాడు రాంబాబు సిరిమామిళ్ల రాంబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం మొక్కులు చెల్లించుకున్నారు. గూడెం మాధవరం నుండి పాదయాత్రను ప్రారంభించి ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం రేమిడి చెర్ల గ్రామంలోనికి ప్రవేశించి స్థానిక టిడిపి నాయకులతో కలిసి నటరత్న తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారికి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని మొక్కుకున్నట్టు వారి తెలిపారు. అందుచేత మా ముక్కులు ఫలించినందున పాదయాత్రగా దైవ సన్నిధికి బయలుదేరి మొక్కులు చెల్లించుకుంటు న్నామన్నారు. రేమిడిచర్ల తెలుగుదేశం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావంగా దేవస్థానము వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర,తెలంగాణ తెలుగుదేశం నాయకులు, జనసేన అభిమానులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు

## రాజి మార్గమే రాజా మార్గము

**జాతీయ లోకదాలత్ లో రాజీపడటంవలన సమయం వృధా కాదు**

**వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాజీమార్గమే రాజమార్గమని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా లో మొత్తం 2652 కేసులు రాజి పడ్డారని,

వికారాబాద్ లో 6366 కేసులు

పరిగి కోర్టు లో461 కేసులు,

తాండూరు కోర్టు లో 1216 కేసులు,

వికారాబాద్ జిల్లా లో మొత్తం రాజీపడ్డ కేసుల సంఖ్య 2652 కేసులని ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ,

రాజి పడదగ్గ కేసులు రాజి చేసుకోకపోవడము వలన కోర్ట్ లలో కేసులు పేరుకు పోతున్నాయని అన్నారు. కేసులు

కొన్ని సంవత్సరాలుగా నడవడము తరువాత పై కోర్టులకు అప్పీళ్లు రావడము వలన కేసులసంఖ్య పెరుగుతూ ఉంటుందని అన్నారు.

ఒక్కొక్క కేసు పది సంవత్సరాలు నడుస్తుందని, అట్లకాకుండా రాజీపడదగ్గ కేసులను రాజి చేసుకునే విదంగా ఈ జాతీయ లోకదాలత్ ను ఏర్పాటుచేయడము జరిగినదని, ప్రతి ముడునెలలకు ఒక సారి రాజి పడదగ్గ కేసులు రాజు పడాలని అన్నారు.

ఇందులో మోటార్ వెహికల్ ప్రమాదాల కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, భూ తగాదాల కేసులు, భార్యాభర్తల కేసులు,

చిన్న చిన్న కొట్లాట కేసులు, బ్యాంక్ అప్పుల కేసులు, బ్యాంకు లలో తీసుకున్న అప్పు మిత్తి తోపెరుకపోయిన వారికి మిత్తిని తొలగించి అసలు మాత్రమే కట్టించుకునే వెసులుబాటు లోకదాలత్ ద్వారా జరుగుతున్నదని అన్నార

ఈ కార్యక్రమంలో

జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్,

సీనియర్ సివిల్ న్యాయమూర్తి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ డిబి శీతల్,

అదనపు న్యాయమూర్తి శ్రుతి దూత, జిల్లా పోలీస్ అధికారి కోటి రెడ్డి,న్యాయవాద బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ .వెంకటేష్, ఉపాధ్యక్షుడు సయ్యద్ కయ్యుమ్

పుబ్లిక్ ప్రసిక్యూటర్ రాజేశ్వర్, అన్వేష్ సింగ్, సమీన బేగం

వికారాబాద్ బార్ న్యావాదులు

శంకరయ్య,నాగరాజు, శ్రీనివాసరావు, వెంకటేష్, బి.నారాయణ, రాము, రాజు, తులిసి రామ్, న్యాయవాదులు వికారాబాద్ జిల్లా పోలీసుఅధికారులు కోర్ట్ సిబంది పాలుగొన్నారు.

## కల్లు బట్టిలో కత్తిపోట్ల కలకలం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బోధన్ నియోజకవర్గంలోని బోధన్ పట్టణంలో కల్లుబట్టిలో కత్తిపోట్లు కలకలం రేపింది. బోధన్ వడ్డెర కాలోనికి చెందిన గంగాధర్ బోధన్ పాత బస్ స్టాండ్ వద్ద గల కల్లు బట్టిలో కల్లు తాగే సమయంలో జీవన్ సింగ్ తో జరిగిన గొడవ లో మాట మాట పెరిగి గొడవ జరిగింది. జీవన్ సింగ్ తన వద్ద ఉన్న కత్తితో గంగాధర్ గొంతును పొడవుగా తీవ్ర గాయాలతో తీవ్ర రక్తస్రావం జరగడంతో బాధితుడు గంగాధర్ ను స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




విజేత
ఆదివారం జూన్ 9,2024

# వ్యక్తి దారుణ హత్య

## నింధితుడి ఇంటికి నిప్పు పెట్టిన గ్రామస్థులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో ఇందల్వాయి మండలం మెగ్యానాయక్ తాండాలో దారుణం జరిగింది. ఒక వ్యక్తిని కొందరు శుక్రవారం రాత్రి దారుణంగా హత్య చేశారు. దాంతో కోపోద్రిక్తులైన అతడి బంధువులు, గ్రామస్థులు హత్యలో ప్రధాన సూత్రదారి ఇంటిని ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. వివరాల్లోకి వెళ్లితే మెగ్యానాయక్ తాండ్నాకు చెందిన లకావత్ వెంగల్ (38) శుక్రవారం రాత్రి డిచ్ పల్లి మండలంలోని సియంసీ కళాశాల వద్ద హత్యకు గురయ్యారు. వెంగల్ హత్యలో పాల్గోన్న మెగ్యానాయక్ తాండాకు చెందిన బిక్యాను పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారిస్తుండగానే బిక్యాతో పాటు సంబంధం ఉన్న మరి కోందరిని అరెస్టు చేయాలని మృతుని కుటుంబ సభ్యులు, తాండావాసులు అందోళనకు దిగారు. బిక్యా ఇంటిని ముట్టడించి బీభత్సం సృష్టించారు. అంతటితో ఆగాకుండా బిక్యా ఇంటికి నిప్పుపెట్టారు. ఈ నేపత్యంలో తాండాలో పోలిస్ లు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కుటుంబ కలహాలతో ఈ హత్య జరిగింది.

# మోర్తాడ్ మండలంలో బడిబాట



అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలో తిమ్మాపూర్, దొనకల్, పాలెం, సుంకేట్, డోన్ పాల్, వడ్యాట్, ధర్మోర, షేట్ పల్లి గ్రామాలలో ఎట్టకేలకు శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మోర్తాడ్ గ్రామంతో పాటు, పలు కాలనీలలో ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిమానిన పిల్లలను, బడి మానేసిన పిల్లలను గుర్తించి బడిబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 23 మందికి 11,500/-వేల రూపాయల జరిమానా

అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 23, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 23 మందికి ? 11,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న తెలుగుదేశం నాయకులు

అక్షర విజేత ఎర్రుపాలెం:

కృష్ణాజిల్లా వీరులపాడు మండలం గూడెంమాదవరం గ్రామానికి చెందిన దొండపాడు రాంబాబు సిరిమామిళ్ల రాంబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం మొక్కులు చెల్లించుకున్నారు. గూడెం మాధవరం నుండి పాదయాత్రను ప్రారంభించి ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం రేమిడి చెర్ల గ్రామంలోనికి ప్రవేశించి స్థానిక టిడిపి నాయకులతో కలిసి నటరత్న తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారికి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని మొక్కుకున్నట్టు వారి తెలిపారు. అందుచేత మా ముక్కులు ఫలించినందున పాదయాత్రగా దైవ సన్నిధికి బయలుదేరి మొక్కులు చెల్లించుకుంటు న్నామన్నారు. రేమిడిచర్ల తెలుగుదేశం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావంగా దేవస్థానము వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర,తెలంగాణ తెలుగుదేశం నాయకులు, జనసేన అభిమానులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ లో 16 వేల కేసుల పరిష్కరం




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జాతీయ లోక్ అదాలత్ లో 16 వేల కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు జిల్లా న్యాయమూర్తి సునితీ కుంచాల అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాలలోని బెంచ్ లలో ఒక్క రోజే అత్యధిక కేసులను పరిష్కారం చూపినట్లు తెలిపారు. అందులో 6500 క్రిమినల్ కేసులు, 30 మోటార్ యాక్సిడేంట్ కేసులు, బ్యాంక్, సివిల్ కేసులు 9000 లను పరిష్కరం చూపి అవార్డులను జారీ చేసినట్లు తెలిపారు.

**జాతీయ లోక్ అదాలత్ లో 6 కోట్ల భూనష్ట పరిహారం కేసు రాజీ...**

నిజామాబాద్ అదనపు జిల్లా కోర్టులో న్యాయ విచారణలో ఉన్న భూనష్ట పరిహారం సివిల్ దావా ఇరుపక్షాల రాజీ మేరకు పరిష్కరిస్తు 6 కోట్ల 11 లక్షల 15 వేల 111 రూపాయలకు గాను జాతీయ లోక్ అదాలత్ శనివారం అవార్డు ను జారీ చేసింది. వివరాలు నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణరావు కు చెందిన ఏడు ఎకరాల వ్యవసాయ భూమిని బలహీన వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం 1984 లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ తరపున నిజామాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి గజిట్ ను విడుదల చేశారు. భూయజమాని అయిన నారాయణ రావు భూనష్ట పరిహారం చెల్లించాలని నిజామాబాద్ అదనపు జిల్లా కోర్టులో 2008 లో పది కోట్లకు దావా దాఖలు చేశారు. ఇరుపక్షాలతో సంప్రదింపులు జరిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల, నిజామాబాద్ అదనపు జిల్లా జడ్జి కనక దుర్గ ఒక రాజీ పరిష్కారంగా మొత్తం 6 కోట్ల 11 లక్షల 12 వేల 111 వందల రూపాయలకు ఒప్పించారు. ఈ మేరకు లోక్ అదాలత్ లో అవార్డు అందజేసి బ్యాంకు చెక్ ను భునష్ట పరిహారదారు నారాయణ రావు కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల, అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పద్మావతి, ప్రభుత్వ న్యాయవాది శ్రీహరి ఆచార్య, సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తమ గౌడ్ పాల్గొన్నారు.

# సరైన సమయంలో చికిత్స ద్వారా బ్రెయిన్ ట్యూమర్ ను నివారించవచ్చు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సరైన సమయంలో చికిత్స చేయడం ద్వారా బ్రెయిన్ ట్యూమర్ ను నివారించవచ్చని మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ కృష్ణాదిత్య అన్నారు. ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి న్యూరో సర్జన్ కృష్ణాదిత్య మాట్లాడుతూ బ్రెయిన్‌లోని కణితుల సమీపంలో కణజాలం, నిర్మాణాలలో వచ్చే గడ్డలు, కణాల పెరుగుదలనే బ్రెయిన్ ట్యూమర్స్ అంటారన్నారు. వీటిలో కొన్ని కాన్సర్స్‌తో సంబంధం లేనివని, మరికొన్ని కాన్సర్‌తో సంబంధం ఉన్నాయని అన్నారు. బ్రెయిన్ ట్యూమర్ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని దీర్ఘకాలం పాటు రేడియేషన్ కు గురయ్యే వ్యక్తులు, పొగతాగే వ్యక్తులు బ్రెయిన్ ట్యూమర్‌లను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. బ్రెయిన్ ట్యూమర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి అని, సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాపాయం తప్పదని, ఏమాత్రం అనుమానం వచ్చినా వైద్యులను సంప్రదించాలని లేకపోతే ప్రాణాల మీదకి తెచ్చుకున్నవారవుతారన్నారు. తలనొప్పి, తలలో ఒత్తిడి, ఉదయం సమయంలో తీవ్రమైన తలనొప్పి, పడుకున్నప్పుడు తలనొప్పి ఎక్కువ అవడం, వికారం, వాంతులు, ఏవైనా రెండుగా కనిపించడం కణితి ఉన్న ప్రదేశాన్ని బట్టి లక్షణాలు మారుతాయన్నారు. కొన్నిసార్లు మూర్ఛ, కంటి సమస్యలు, మాటలు సరిగ్గా మాట్లాడలేకపోవడం, సరిగ్గా నడవలేకపోవడం, ముఖం ఓ వైపు తిరిగిపోవడం, ప్రవర్తనలో మార్పు, మతిమరపు లాంటివి కనిపిస్తాయి. మెదడులోని కణితి పరిమాణాన్ని బట్టి స్థలాన్ని ఆక్రమిస్తుందని. కణితి పెరిగిన కొద్ది మెదడు కణజాలంపై ఒత్తిడి పెరుగుతుంది అని అన్నారు. వీటిని గుర్తించడానికి ఎంఆర్ఐ చేయించుకోవాలని అని అన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్ ఇంచార్జి స్వామి, మార్కెటింగ్ ఇంచార్జి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల, కాలేజీలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

అక్షర విజేత, మోర్తాడ్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా సైన్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు పాల్దే కృపాజ్యోతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని, అయినా కూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, సామాన్య ప్రజలకు చదువు అందకుండా చేస్తున్నారని అధిక ఫీజులతో ప్రజల రక్తాన్ని తాగుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లను ప్రారంభించి విద్యాసంస్థలలోనే పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు మొదలైనవి వారి క్యాంపస్ లోనే అమ్ముతూ పెద్ద ఎత్తున వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలలోబడి ఫీజుల వివరాలను బోర్డులో ఏర్పాటు చేయాలన్నారు కానీ చాలా స్కూల్స్ మరియు కాలేజీలు ఈ నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిన ఫీజులను వసూలు చేస్తున్నారు. స్కూలు ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు అంటూ రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు పెద్ద ఎత్తున దోచుకుంటున్న కనీసం విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఏమి పట్టించుకోవడం లేదని ఆమె ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున విద్య పేరుతో చేస్తున్న ఈ వ్యాపార దోపిడిని నియంత్రించకపోతే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజాసైన్యం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కొలికపూడిని కలిసిన వాకదాని శ్రీనివాసరావు

**కూటమి విజయం పట్ల హర్షం**

**నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని హామీ**



అక్షరవిజేత, తిరువూరు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యుడుగా గెలుపొందిన కొలికపూడి శ్రీనివాసరావును టిడిపి తిరువూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వాకదాని శ్రీనివాసరావు ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా శనివారం తిరువూరు పట్టణంలో ఆయనను స్థానిక టిడిపి నాయకులతో కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా తన విజయం కొరకు కృషి చేసిన కూటమి శ్రేణులకు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు శాసనసభ్యులు కొలిక పూడి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# మృగశిర కార్తి సందడి చుక్కలంటిన చేపల ధరలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :

మృగ శిర కార్తీ సందర్భంగా పెద్ద శంకరంపేట మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో సందడి నెలకొంది రోహిణిలో వేడెక్కిన శరీరం చల్లబడేందుకు మృగశిర కార్తి రోజు చేపలు తినాలనేది ఆనవాయితీ గా వస్తుంది అయితే పెద్ద శంకరంపేట మండలంలోని మార్కెట్ కు చేపలు భారీగా రావడంతో జనం ఎగబడ్డారు వ్యాపారులకు గిరాకీ బాగా ఉన్న కొనుగోలుదారులకు మాత్రం చేపల దరలు చుక్కలు చూపించాయి కిలో రూ 450 నుండి 600 వరకు అమ్మడంతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు అయినా మృగశిర కార్తె రోజు చేపలు తినాలని ధర ఎక్కువైనా సరే తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు కొనుగోలు చేశారు. అయితే సామాన్య మానవుడు కొర్రమీన్ కొనుగోలు చేయలేక తినలేకపోయారు. బంగారు తీగ చేపలు,రవ్ టా చేపలు,పాపర చేపలు, మాత్రం రూ 200చొప్పున విక్రయించారు. ఏది ఏ మైనప్పటికీ మృగశిర సందడి నెలకొంది. ఈరోజు నుండి వర్షాకాలం ప్రారంభం

# చింతకింది బిక్షపతి కి మెరుగైన వైద్యం కోసం పది వేలు ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు!! జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని చింత కింది బిక్షపతి కాలు ఫ్యాక్చర్ కావడంతో వారి కుటుంబాన్ని జడ్పిటిసి పబ్బామహేష్ గుప్తా పరామర్శించి, మనోధైర్యం తెలిపి నేనున్నాను అని భరోసా కల్పించారు. అనంతరం వారి సొంత నిధుల నుండి 10000 వేలు రూపాయలు ఆర్థిక సాయం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ , తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య, వార్డు సభ్యులు వంజరి కొండల్ బసంపల్లి పోచ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాసంపల్లి రామా గౌడ్, చింతకింది రాజు ,వంశి ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# రామోజీరావు మృతి పత్రికా మీడియా రంగానికి తీరని లోటు! జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.

ఈనాడు సంస్థల అధినేత, అక్షర యోధుడు ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని శివంపేటమండల జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాఒక ప్రకటనలో పేర్కొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత,తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు. ఈనాడు సంస్థలలో దేశవ్యాప్తంగా పత్రికా మీడియా రంగాలలో కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా మీడియా రంగంలో తెలుగు ఖ్యాతిని పెంచారన్నారు. మీడియా రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా విలువలతో కూడిన సేవలు అందించారన్నారు. అన్నదాత, ప్రియా పచ్చడి, మార్గదర్శి తోడుంటే ఆనందం మీ వెంటే అంటూ ఎన్నో విలువలతో కూడిన వ్యాపారాలు చేసేవారన్నారు .రామోజీ ఫిలిం సిటీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందనన్నారు పేపర్ బాయ్ గా, జర్నలిస్టుగా, మీడియా అధిపతులుగా,గొప్ప పారిశ్రామిక వ్యాపారవేత్తగా తమ విలువైన సేవలు తెలుగుజాతికి అందించారన్నారు .జర్నలిజంలో ఒక శిఖరం నేలకొరిగిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు పత్రిక మీడియా సోదరులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాఅన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్లు, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధుడు రామోజీ మెంటే పార్థసారథి...



అక్షరవిజేత,భీమవరం:

ఈనాడు అధినేత రామో జీరావు మరణం పట్ల టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో భీమవరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం మెంటే పార్థసారధి మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు,దేశానికి అందించిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేస్తూ రామోజీరావు మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రామోజీరావు తెలుగు వెలుగని ఆయన మృతి తీరని లోటని ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించారంటూ కితాబుతో

రామోజీ తెలుగు ప్రజల ఆస్తిగా పేర్కొన్నరు. పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం పనిచేశారంటూ

వ్యాఖ్యానించారు.ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎండి నౌషాద్ తెలుగు మహిళ రాష్ట్ర కార్య నిర్వహణ కార్య దర్శి మాదాసు కనకదుర్గ టిడిపి నాయకులు భూపతి రాజు బుజ్జిరాజు బొక్క శ్రీనివాస్ ఐఏఎస్ యాదవ్ డి.వి.ఎస్.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మురుగునీరు పంట పొలాల్లోకి చేరడం వల్ల రైతుల్లో ఆందోళన ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు





అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ తక్కూరి వాడ నుండి సుంకేట్ వెళ్లే బైపాస్ రోడ్డు ప్రక్కనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గత ప్రభుత్వం నిర్మించింది. అంతేకాకుండా ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూమ్ లో 120 మంది లబ్ధిదారులకు ఇలా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. దీంతో ఇండ్ల లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ లలో 160 మంది లబ్ధిదారులు నివాసం ఉండడం వల్ల ప్రతి డబుల్ బెడ్ రూమ్ ఇంటి మరుగుదొడ్డి ,గాని మూత్రశాలలు ఇళ్లలో నుండి బయటకు వెళ్లడానికి డ్రైనేజీ నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యము, సరిగా డ్రైనేజీ నిర్మించకపోవడం వల్ల నో తెలియదుగాని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని మురుగు, మూత్రశాలల మురుగునీరు డ్రైనేజీ నెలలోపే నిండిపోవడంతో, డ్రైనేజీ నుండి మురుకు నీరు పంట పొలాల్లోకి వెళ్తుంది. దీంతో పంట కోత కోసుకునే రైతులు, లేదా పంటలు సాగు చేసే రైతులు దుర్వాసనకు తట్టుకోలేక ఆందోళన చెందుతున్నారు. మురుగు నీరు పంట పొలాల్లోకి కాల్వ మాదిరిగా పారడంతో పంట పొలాలు సైతం నష్టపోతాయని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా పనులకు కూలీలు గాని, పంట కోతకు వరి కోత యజమానులు గాని ఈ దుర్వాసనకు రావడానికి ముందుకు రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్డితో, మూత్రశాలలతో నిండిన మురుగు డ్రైనేజీ నుండి సరైన సమయంలో తొలగించకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఈ మురుగు నీరు విషయమై మోర్తాడ్ మండల ఆర్.ఐ కి రైతులు విన్నవిస్తే రెవెన్యూ పరిధిలోకి రాదని, ఆర్.అండ్.బి అధికారుల పరిధిలోకి వస్తుందని వారికి తెలియజేయాలని రెవెన్యూ అధికారులు చెప్పడం, రెవెన్యూ అధికారులకు ఏ మేరకు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సలహా మేరకు ఆర్. అండ్ .బి.అధికారులకు అధికారులకు విన్నవించినప్పటికీ ఎన్నికల కోడ్ ఉందని, ఇప్పుడు తాము ఏమి చేయలేమని రెవిన్యూ శాఖ మాదిరిగానే, ఆర్.అండ్.బి అధికారులు సైతం చేతులెత్తేశారని రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాకుండా ఈ మురుగు నీరు కాల్వ మాదిరిగా మారిందని, చెత్త చెదారం సైతం ఈ మురుగు కాలువలో కొట్టుకు వస్తుందని, ఎవరో కొందరు ఆకతాయి లు మద్యం సేవించి మద్యం బాటిళ్లు సైతం పారవేయడంతో మరింత రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఎన్నికల కోడ్ అనంతరం డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద నిర్మించిన డ్రైనేజీ లోని మురుగు నీరునుతొలగిస్తామని చెప్పి, ఇప్పటివరకు తొలగించలేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ మురుగు నీరు వల్ల తాము ఎంతో పంటలునష్టపోయామని, అయినా అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని రైతులు అధికారుల తీరు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ వద్ద నిర్మించిన డ్రైనేజీలో గల మురుగునీరు శాశ్వతంగా పంట పొలాల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ దుర్వాసన వల్ల రైతులు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. లేనియెడల మండల కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామని రైతులు హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులపై, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పి పరిష్కరించాలని అధికారులపై చర్యలు చేపట్టాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని రైతులు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# రాజీయే రాజమార్గము

## జాతీయ లోక్ అదాలత్ లో 2064 కేసులు పరిష్కారం

### -మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. ప్రియాంక



అక్షర విజేత గజ్వేల్ :- గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 2064 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు. లోక్అదాలత్ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు.

# వినాయక చౌరస్తా మార్కెట్ రోడ్డు తేలికపాటి వర్షానికి నిండుకుండలా మారిన వర్షపు నీరు

### -నడవడానికి నాన్న అవస్థలు పడుతున్న ప్రజలు దీనికి తోడు రోడ్డుపై పండ్ల బండ్లు

### -పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు







అక్షరవిజేత, తాండూర్

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో తేలికపాటి వర్షానికి వినాయక చౌరస్తా మార్కెట్ రోడ్డు ప్రధాన రహదారి నిండుకుండలా మారి ప్రయాణించడానికి వీలు లేకుండా పోయిందని తాండూర్ పట్టణ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. శనివారం తాండూర్ పట్టణంలో తేలికపాటి వర్షానికి తాండూర్ పట్టణం లోని ప్రధాన మార్కెట్ రోడ్డు, వినాయక చౌరస్తాలో నిండుకుండలా మారి ప్రజలు ప్రయాణం చేయడానికి వీలు లేకుండా పోయిందని తాండూర్ పట్టణానికి చెందిన ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తమకు ఏమి పట్టదు అన్నట్టు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూస్తూ చూడనట్టు ఉండడం ఏంటని ప్రజలు అంటున్నారు. వెంటనే ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని వర్షం నీరు రహదారుల మీద నిల్వ ఉండకుండా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కోర్టులో జరిగిన మెగా లోకదాలత్ లో 931 కేసుల పరిష్కారం .



అక్షరవిజేత, మధిర

శనివారం రోజు మధిర కోర్టులో ప్రధాన న్యాయమూర్తి టి. కార్తీక్ రెడ్డి అధ్యక్షతన మెగా లోక్ అదాలత్ జరిగింది .వివరాలు ఇలా ఉన్నాయి .ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్సైజ్ కేసులతో సహా 174 కేసులుపరిష్కారం కాగా 1,06,370 రూపాయలు జరిమానా విధించారు .అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 76 కేసులు పరిష్కారం కాగా 1,02 ,100 రూపాయలు జరిమానా విధించారు .ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోర్టు లో 681 కేసులు పరిష్కారం కాగా 35,700 రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా జరిగిన న్యాయ చైతన్య సదస్సులో ప్రధాన న్యాయమూర్తి టీ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కక్షిదార్లు సంయమనం పాటించి సాధ్యమైనంత వరకు పట్టుదలకు పోకుండా కేసులు పరిష్కారానికి చొరవ చూపాలని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో ద్వితియ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం అబ్రహం ,కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఎన్ .నాగలక్ష్మి ,జె .భద్రయ్య బార్ అధ్యక్షులు బి .పుల్లారావు సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు,చింతల గోపాల్,ఎన్. జనార్దన్ రావు ,పల్ల పోతుల కృష్ణారావు ,టీ.వెంకట్రావు ,కె.విజయ్ కుమార్ ,ఎంసతీష్ ,జే. రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా ఎక్సైజ్ అధికారులు ,పోలీస్ సిబ్బంది ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. లోకదాలత్ దిగ్విజయానికి సహకరించినందుకు పోలీసుఅధికారులు,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది యస్. దివి, బి. హనీషా,ఉపేందర్లనున్యాయమూర్తిఅభినందించారు..



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూన్ 9,2024

## కొలికపుడిని కలిసిన తిరువూరు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం నాయకులు



అక్షరవిజేత, తిరువూరు
నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియ చేసిన యాదవ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వాకదానిలక్ష్మీనారాణ, కందుల విజయ్ కుమార్ మాస్టర్, జొన్నలగడ్డ. రాంబాబు మాస్టారు, నర్సింగ్ నాగరాజు, వాకదాని. శ్రీనివాసరావు ,తోట .వేణు,తోట.వెంకటేశ్వరరావు,చెన్నువెంకటేశ్వరావు ,ముతరాటకవు.హరిబాబు, కట్ట విశ్వనాథం, కాటమరాజు , పదిలం రమణయ్య, ఐతం రాజు,నర్సింగ్ చిన్ననాగరాజు, చేన్ను. మహేష్,నాగేశ్వరరావు, బాజీ, నాగేశ్వరరావు, తోట మారీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారిని దర్శించుకున్న భక్తులు



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పంచామృతాలతో ఘనంగా సర్వాంగ అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ముత్యాల కవచలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. శనివారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.మహిళ భక్తులు పొంగలి చేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నివేదన చేసి మొక్కలు తీర్చుకున్నారు.అదేవిధంగా పద్మావతి అమ్మవారి ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పద్మావతి దేవి ఆలయాన్ని దర్శించుకుంటే సకల భోగములు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భార్యాభర్తల మధ్య తీవ్ర మనస్పార్ధలు

**-కుల పెద్దలతో పంచాయితీ**

**-భార్య తరపు బంధువుల పై భర్త దాడి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 6వటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డైరీ ఫారం దగ్గర తాజ్ దాబా వద్ద భార్య తరపు బంధువు లను భర్త దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం బోధన్ నియోజకవర్గంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన సభా బేగం ను నిజామాబాద్ నగరంలోని ఆటో నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అలీతో వివాహం జరిగిందని సభా బేగం తండ్రి సయ్యద్ యూసుఫ్ తెలిపారు. వీరికి ఒక బాబు ఒక పాప ఉందని తెలిపారు. ఈ 5 సంవత్సరాల కాలంలో భార్యాభర్తల మధ్య తీవ్ర మనస్పార్థలు వచ్చాయని వాపోయారు. ఏకంగా నాలుగు సార్లు పంచాయితీ పెట్టించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భర్తతో గొడవపడి భార్య సభా బేగం పుట్టింటికి తొమ్మిది నెల క్రితం వచ్చేసింది. ఈ క్రమంలో శని వారం భార్యాభర్తల పంచా యతీ మరోసారి కుల పెద్దల వద్దకు వచ్చింది. కుల పెద్దలు భార్యాభర్తల ఇద్దరిని సము దాయించి గొడవలు పడకుండా కలిసిమెలిసి ఉండాలని సూచిం చారు. పంచాయితీ అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో తాజ్ దాబా వద్ద భార్య తరపు బంధు వులపై భర్త కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడ్డ క్షత్ర గాత్రుడిని చికి త్స నిమిత్తం బంధువులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. సయ్యద్ అలీపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోని న్యాయం చేయాలని 6వ టౌన్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు.

# పెద్ద ఆమీరంలో ఫిల్టర్ బెడ్ కు శంకుస్థాపన

### ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్

## ఎస్ ఆర్ కె నిశాంత్ వర్మ



లిఅక్షరవిజేత,భీమవరం: సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రజల ప్రగతికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉం టుందని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం ఉద యం కాళ్ల మండలం పెద అమీరం గ్రామంలో ప్రజల కొరకు గ్రామపంచాయతీ త్రాగునీటి అవసరాల నిమిత్తం సుమారు రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించే ఫిల్టర్ బెడ్, సంపు నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రసాద్ ప్రసాద్ కన్స్ట్రక్షన్స్ అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్ , ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దీని నిర్మాణం చేపడుతున్నట్లు నిశాంత్ వర్మ వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేషన్కు, ప్రసాద్ అండ్ కో కన్స్ట్రక్షన్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 60,000 లీటర్ల సామర్థ్యంతో సంపు, ఫిల్టర్ బెడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామపం చాయతీ ఉపసర్పంచ్ జవ్వాది కిషోర్, ఉండి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కోరా రామ్మూర్తి, వార్డు మెంబర్లు పలువురు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహానికి భూమిపూజ





అక్షర విజేత పరిగి
వికారాబాద్ జిల్లా కులకచ్చర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో శనివారం స్వామి వివేకానంద విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాలి

బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు
లిశ్రీ కరణం ప్రహ్లాద్ రావు లి

బిజెపి పరిగి నియోజకవర్గం ఇంచార్జ్
లిశ్రీ బూనేటి మారుతి కిరణ్ లి

బిజెపి పార్టీ సీనియర్ నాయకులు
లిశ్రీ గణపురం వెంకటయ్య లి పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వామి వివేకానంద యొక్క అడుగుజాడల్లో నడవాలని , వారి యొక్క జ్ఞానం అనంతమైనదాని ప్రతి యువకుడు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని రాబోవు తరానికి వివేకానంద యొక్క సేవా గుణాన్ని దేశం పట్ల అంకిత భావాన్ని దేశానికి ఇవ్వడమే గాని దేశం నుంచి ఏది ఆశించకూడదనే అనే పఠాణి నేర్పాలని సూచించడం జరిగింది.

యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజయ్య,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు ,జానకిరామ్ , కమ్మరి మోనాచారి, బుచ్చన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ , ఆంజనేయులు , జాజుల అనిల్ ,బిజెపి నాయకులు విజయందర్ పటేల్,వెంకటయ్య గారు నర్సిములు,రాతికింది రాజు మండల ప్రధాన కార్యదర్శులు హానుమంతు , వెంకటేశ్ , స్థానిక గ్రామస్తుల పూజారి విజయ్ కుమార్ , పోమాల అనంతయ్య , మల్లేశం గారు, కాకి బిచ్చయ్య , ఉప్పు శివకుమార్, ప్రభాకర్ , అమర్, సదానంద్ ,ముసలి బాబు పులింగ గోపాల్, గుండా శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ లోక్ ఆదాలత్ తో 528 కేసుల పరిస్కారం



అక్షర విజేత పరిగి
శనివారం రోజున, పరిగి కోర్టు ఆవరణలో లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వహించిన నేషనల్ ఆదాలత్ కమిటీ ఛైర్మెన్ పరిగి జూనియర్ జడ్జ్ నాగుల శిల్పా నిర్వహించడం జరిగింది,ఇందులో భాగంగా క్రిమినల్ కేసులను, మరియు సివిల్ కేసులను రాజీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ ప్రెసిడెంట్ %చీ% శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ భక్త కుమార్ , %ట్రా% దీప రాణి , మరియు %ూ+ా% వెంకట్ రెడ్డి , మరియు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రోటరీ క్లబ్ 72 వ వేడుకలు




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 72 వసంత వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రం బర్కత్పుర రోటరీ నిజామాబాద్ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆవిర్భవించి నేటికీ 72వ ఏటా అడిగిడుతున్న సందర్భంగా సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కానుగంటి వంశీ కిరణ్ తన తండ్రి కానుగంటి వేణుగోపాల్ ఫౌండేషన్ సహకారంతో రూ. 50 వేల విలువ గల శీతల శవ పేటికను క్లబ్ కు అందజేశారు. గత రెండు దశాబ్దాలకు పైగా జిల్లాలో మొట్ట మొదటిసారిగా శీతల సభ పేటికను ప్రజలకు ఉచితంగా ఇస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రస్టు చైర్మన్ వేద ప్రకాష్ మిట్టల్, రోటరీ జిల్లా 3150 అసిస్టెంట్ గవర్నర్ వి శ్రీనివాసరావు, ఇందూరి శ్రీనివాస్, భరత్ పటేల్, రాజ్ కుమార్ సుబేదార్, దర్శన్ సింగ్ సోకి, జగదీశ్వరరావు, కట్కం శ్రీనివాస్, జ్ఞాన ప్రకాష్, చిలక ప్రకాష్ , శ్రీరామ్ సోనీ, విజయరావ్, పార్సిరాజేశ్వర్, ధన్ పాల్ శ్రీనివాస్, జుగల్ జాజు, శ్యామ్ ఆగర్వాల్, గోపాల్ సోని, వైవి రాం మోహన్ రావు, సుధీర్ గుప్తా, ఆకుల అశోక్, రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## చూస్తే నోరూరే....తింటే కంగారే!

**-కల్తీ ఫుడ్ పై అధికారుల కొరడా**

**-అరోమా రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు**

**-లేబల్ లేని నూడుల్స్ ప్యాకెట్లు బిర్యానీ, మాంసం సీజ్**






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : చూస్తే నోరూరె తింటే కంగారే అన్నచందంగా తయారైంది నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్టారెంట్ల పరిస్థితి. శనివారం నగరంలోని కల్తీ ఫుడ్ పై అధికారులు కొరడా ఝులిపించారు. ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు, కంట్రోలర్ నగరంలోని పలు హెూటళ్లపై దాడులు నిర్వహించారు. నగరంలోని హైదరాబాద్ రోడ్డు లో గల అరోమా రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ టాస్ స్ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అరోమా రెస్టారెంట్ వంట శాలను పూర్తిగా పరిశీలించారు. ఈ దాడిలో నిలువ ఉంచిన చికెన్, ఫిష్ మాంసం, కలరు వాడిన బిర్యాని, అధికారులు స్వాధీనం చేసుకుని చెత్తబుట్టలో వేశారు. అదేవిధంగా నగరంలోని పలు రెస్టారెంట్లను కూడా అధి కారులు తనిఖీలు చేపట్టారు.



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూన్ 9,2024

## పి ఎం జి యువసేన సభ్యులు ఖదీర్ ను ఘనంగా సన్మానించిన జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, మండల పత్రిక విలేకర్ ఖదీర్ బాయ్ జన్మదినం సందర్భంగా శివంపేట మండల జడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా ఖదీర్ బాయ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపి అనంతరంశాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా, శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, వార్డు సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, మరియు ప బ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకలొ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
బాన్సువాడ నియోజక వర్గంలోనీ కోనాపుర్ - హాన్మజీపెట్ లో 19-9-2023 లో.రూ. 12 కోట్లతో ప్రభుత్వ గిరిజన పాఠశాల (బాలికల) భవన నిర్మాణం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో రూ. 5 కోట్లతో ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) భవన నిర్మాణ భూమి పూజకు ముఖ్య అతిథిగా బాన్సువాడకు విచ్చేసిన గిరిజన సంక్షేమం,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. స్థాన ప్రతినిదులు నాయకులు పాల్గొన్నారు ...



నబాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్-హన్మాజీపేట వద్ద జూన్ 8,2024 లో రూ.12 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల.భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మాజీ మంత్రి, శాసనసభ సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు. ఓకే భవనానికి 19 సెప్టెంబర్ 2023లో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇదే భవనానికి సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు . మళ్లీ ఇదే భవనానికి జూన్ 8న 2024 లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భూమి పూజ చేయడం పట్ల ఒకే భవనానికి రెండుసార్లు శంకుస్థాపన చేస్తారా అంటూ ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి . గతంలో భూమి ఇస్తున్న వారు ఇప్పుడు ఇవ్వడం లేదని చెప్పడంతో, మరొకరు భూమి ఇస్తా అంటే ఆ భూమిలో శనివారం పోచారం శంకుస్థాపన చేశారు. ఇంత పోటీపడి రెండుసార్లు శంకుస్థాపన చేసిన ఈ భవనాన్ని త్వరలో నిర్మిస్తారా? లేక శిలాఫలకం దర్శనమిస్తుందా? వేచి చూడాల్సిందే.

## చిన్న కొడప్గల్ లో సినిమా షూటింగ్ సందడి

అక్షర విజేత పిట్లం.
చిన్న కొడప్గల్ సినిమా షూటింగ్ సందడితో చుట్టుపక్కల గ్రామ ప్రజలు వచ్చి ఆసక్తిగా తిలకిస్తూ సందడి సందడిగా చిన్నకొడప్గల్ గ్రామంలో నెలకొంది



వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలోని తెలుగు సినిమా పంచాయతీ టైటిల్ పేరు రూపొందుతున్నటువంటి సినిమా షూటింగ్ ఆర్ నరసింహ రెడ్డి ఇంట్లో గడిలో సినిమాలోని కొన్ని సన్నివేశాలను అక్కడ షూటింగ్ చేశారు. హాలో చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు వచ్చి ఆసక్తిగా తిలకించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రాంతాలలో సినిమా షూటింగ్ తీయడం చాలా ఆనంద దాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు మరియు పాండు పటిల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరమే ఆయుధంగా తెలుగుజాతికి వెలుగులు నింపిన వ్యవస్థాపకుడు.....రామోజీరావు

### తెలుగుజాతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం...



అక్షరవిజేత,భీమవరం:
అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త చెరుకూరి రామోజీరావు సంతాప సభ శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన టిడిపి కార్యకర్తలు వివిధ సంఘాలు రాజకీయ పార్టీల సమక్షంలో ఘన నివాళులు ఆర్పిస్తు నిర్వ హించారు ఈ సందర్భంగా శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడు తూ జగన్ అవినీతిని తన పత్రిక ద్వారా ఎండగట్టిన పాత్రికేయం రామోజీరావు సొంతం అని ఒక సామాన్య కుటుంబంలో రామోజీరావు జన్మించి ప్రపంచ గుర్తింపు పొంది తన పత్రిక ద్వారా అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలనకు నిలువుటద్దంగా నిలిచారని రామోజీరావు లక్షలాదిమందికి జీవనోపాధి కల్పించి వారి యొక్క జీవితాలలో వెలుగులు నింపారని ప్రపంచంలోనే అతిపెద్ద రామోజీ ఫిలిం సిటీ యుగాంతం వరకు నిలిచి పోతుందని రామోజీరావు ఒక వ్యక్తి కాదని ఒక పత్రిక మహా ప్రస్థానం అనే నివాళులు అర్పించారు కార్య క్రమం నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 1936లో ఒక రైతు కుటుం బంలో రామోజీరావు జన్మించారని మార్గదర్శి చిట్ఫండ్ కంపెనీని ఏర్పాటు చేసి ఈనాడు పత్రికను స్థాపించి అక్షరాన్ని ఆయుధంగా మలిచి ప్రజా చైతన్యం చేసిన రామోజీరావు ను పాత్రికేయ రంగం నిరంతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన 1996లో భీమవరం వచ్చినప్పుడు కలిశానని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు జిల్లా బీసీ సంఘం నాయకులు గంటా త్రిమూర్తులు జనసేన రాష్ట్ర నాయకులు మల్లినీడి తిరుమలరావు బాబి బిజెపి అరసవల్లి సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్ , పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ ,చైతన్య భారతి భట్టిప్రోలు శ్రీనివాస రావు ,టిడిపి నాయకులు కోంద్రు శ్రీనివాస్, నీలాతి రమేష్ , విజ్జురోతి రాఘవులు, ఎన్సిసి మెజర్ డాక్టర్ ఏ వీరయ్య ,రాష్ట్ర మున్సిపల్ మినిస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కృష్ణ మోహన్ లు రామోజీ రావు సేవలను కోనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .చివరగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి రామోజీరావుకు జోహార్లు అర్పించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేటుపరంగా ఆరోగ్య సేవలు అందిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు క్లినిక్ లు, నర్సింగ్ హోమ్ లు, ఆర్ఎంపి, పిఎంపీల యొక్క ప్రథమ చికిత్స కేంద్రాలు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అనుగుణంగా ఎన్ని ఉన్నాయి, వాటిలో రిజిస్టర్డ్ అయినవి ఎన్ని, రిజిస్టర్డ్ కానివి ఎన్ని, అందులో నిబంధనలకు అనుగుణంగా రెన్యువల్ చేయించుకుంటున్నవవి ఎన్ని, చేయించుకొని ఎన్ని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టి కనుగుణంగా, నిబంధనల కనుగుణంగా ఆసుపత్రిలో వసతుల సౌకర్యాలు ఉన్నాయా లేవా ఫైర్ సేఫ్టీ సౌకర్యాలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులు, అదేవిధంగా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ జరుగుతున్నదా లేదా ప్రతి ఆసుపత్రి ఎదురుగా తగినంత పార్కింగ్ సౌకర్యం అదేవిధంగా ఆరోగ్య సమాచారాన్ని ఆసుపత్రుల్లో ప్రదర్శన జరుగుతున్నది లేనిది తెలుసుకొనుటకై ముఖ్యంగా ప్రజారోగ్యానికి సంబంధించిన సుమారు 18 వ్యాధుల నోటిఫికేషన్, ఒకవేళ ప్రైవేట్ లో నమోదైతే వాటిని వెంటనే వైద్యారోగ్య శాఖ అధికారులకు తెలియజేసి తగిన సమయంలో చికిత్స అందించి సమాజంలో వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకునేలాగా చర్యలు చేపట్టడం, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మెడికల్ ఆఫీసర్ల ద్వారా టీంలు ఏర్పరిచి నిర్వహించడం జరుగుతున్నది. ఈ సర్వే రాష్ట్ర అధికారులు ఆదేశాల మేరకు జరుపుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ తెలియజేశారు. శనివారం స్థానిక పట్టణంలోని ఖలీల్ వాడి లో గల విష్ణు పర్టిలిటీ హాస్పిటల్, మెడికేర్ హాస్పిటల్, కోణార్క్ హాస్పిటల్, లైఫ్ లైన్ హాస్పిటల్ ని సర్వే చేస్తున్న బృందాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ బృందాలలో నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంజన, హెచ్ఈఓ సంతోష్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీధర్ రఘు ఉన్నట్లు తెలియజేశారు.



## సింగూరు నీళ్లు గుండు వాగులో కలపాలి సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేశం




అక్షరవిజేత,టేక్మాల్ :
సింగూరు ప్రాజెక్టు నీరును టేక్మాల్ మండలం లోని గుండువవాగులో కలిపి అల్లాదుర్గం,టేక్మాల్, పాపన్నపేట్ మండలాలకు సాగులు నీరు అందివ్వాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం టేక్మాల్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. 2017 సంవత్సరంలో ఈ ప్రాంతంలో సింగూరు కలపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, ఈ ప్రాంతంలో ఉద్యమం చేశాను గుర్తుచేశారు. పుల్కల్ ఆందోల్ చెరువులను నింపి అక్కడ కాళ్లకు సిమెంట్ లైనిం1 68 కోట్లు నిధులు మంజూరు చేశారు గుర్తు చేశారు. టేక్మాల్, అల్లాదుర్గం ,పాపన్నపేట్ ,మండలాల ప్రజలు ఏం పాపం చేశారని వారు గుర్తు చేశారు. సుమారు నాలుగు లక్షల ఎకరాలకు నీరు అందించే విధంగా ఈ గుండు వాగు ప్రాజెక్ట్ ఉందని గుర్తు చేశారు. మూడు మండలాల్లోని రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ కల్పించుకొని గుండువాగుకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను కదిలించి ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, టేక్మాల్ మండల నాయకులు, విజయ్, కరుణాకర్, అరుణ్, అశోక్, లు ఉన్నారు.

## తాడేపల్లిగూడెం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

### మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ..



అక్షరవిజేత,భీమవరం:
పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి కొట్టు సత్యనా రాయణ ఎన్నికలో కష్టబడి పనిచేసిన వైసీపీ నాయుకులు, కార్యక ర్తలుకు నా ధన్యవా దములు ప్రజలు ఇచ్చిన తీర్పును మనం శిరసావ హించాల్సిదే తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే
జగన్ మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల కు మంచి చేశాడు దేశం లో పేద ప్రజలకు మంచి చెయ్యాలనే ఆలోచించే నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డి మన నాయకుడు చేసిన తప్పిద్ధం కార్యకర్తలు ను దూరం చేసుకోవడం
పార్టీ ఓడిపోవడానికి మరో కారణం ఐప్యాక్ సంస్థ పార్టీ వాలంటీర్ వ్యవస్థ పార్టీకి తీరని నష్టం కలిగించింది 30సం నా రాజకీయంలో నా వైపు ఏలు ఎత్తి చూపించుకునే సందర్భం రాలేదు ఎప్పటికీ రాదు ఈరోజు రాష్ట్రం లో విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయి ప్రజలు, గెలిపించిన నాయు కులు మీరు ఆలోచించుకోవాలి ఇల్లు అలకగానే పండగ కాదు గెలిచిన నాయుకులు ఈ విషయం గుర్తుంచుకోవాలి పనికిమాలిన చెత్తను వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోషించారు వారి వల్ల ముఖ్యమంత్రిని కలవలేకపోయాం కొట్టు సత్యనారాయణ అనేవాడిపై అవినీతి మరకలు రుద్దారు, నాకేం కొత్త కాదు. నాకు కష్టపడినా వ్యాపారలు ఉన్నాయి నాకు ఎందుకు కక్కుర్తి మీరు అధికారం లో ఉన్నారుగా ఇప్పుడు నిరూపించండి మీకు ఛాలెంజ్ చేస్తున్న తాడేప ల్లిగూడెం ఎమ్మెల్యే గెలిచినా బోలిశెట్టి శ్రీనివాస్ కి మరియు కూటమి ప్రభుత్వ నికి నా హృదయ పూర్వకా శుభాకాంక్షలు తెలియచేస్తున్న.ప్రత్రిక రంగంలో రారాజు గా మెలిసిన రామోజీ రావు మన మధ్యలో లేకపోవడం మన దురదృష్టం రామోజీ రావు కు నా తరుపున వైస్సార్సీపీ పార్టీ తరుపున నివాళులు అర్పిస్తున్నాను.



విజేత
ఆదివారం జూన్ 9,2024
అక్షర విజేత NEWS



SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# రామోజీ మృతి బాధాకరం ... తోట సీతారామలక్ష్మి.



అక్షరవిజేత,భీమవరం:
మీడియా దిగిజం ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి బాధాకరమని టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఈరోజు వారి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి నాయకుల సమక్షంలో రామోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, బుల్లితెర,రామోజీ ఫిలిం సిటీ,సినీరంగా చిట్స్ అండ్ ఫైనాన్స్ వ్యాపార రంగాల్లో లక్షలాది మందికి ఉపాధి కల్పించిన రామోజీ మృతికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధాని కార్యదర్శి మెరగాని నారాయణమ్మ టిడిపి కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలాభత్తుల ఐజాక్ బాబు వీరవాసరం, భీమవరం మండలాలు మరియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేవు వెంకన్న కౌరు పృధ్విశంకర్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ చల్ల బోయిన గోవింద్ మల్లువలస రాము పడమట సోమేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మరిపెడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకి నివాళులు



అక్షర విజేత మరిపెడ:-
శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మీడియా మొఘల్ చెరకూరి రామోజీ రావుకు మరిపెడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగా మొదలైన రామోజీ రావు ప్రస్థానం లక్షలాది మందికి అండగా నిలబడే వ్యవస్థగా ఎదిగిన తీరు నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. మార్గదర్శి చిట్ ఫండ్స్ తో మొదలై సితార సినీపత్రిక,ఈనాడు దినపత్రిక,ప్రియా పచ్చళ్ళు, కళాంజలి షోరూమ్లు ,ఈటీవీ చానళ్ళు నెలకొల్పి తిరుగులేని పారిశ్రామిక వేత్తగా దేశంలో ప్రఖ్యాతి గాంచారని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామోజీ ఫిలిం సిటీ నిర్మాణం ఆయన జీవితంలో కలికితురాయిగా నిలిచిందన్నారు. 80కి పైగా చలనచిత్రాలను నిర్మించిన కళామ్మతల్లి ముద్దుబిడ్డగా అభివర్ణించారు. క్రమశిక్షణ , సమయపాలన,నిబద్ధతలతో చేపట్టిన ప్రతి రంగంలో నూతన వరవడి సృష్టించి చరిత్రలో నిలిచారని కొనియాడారు. తెలుగు జాతికి గర్వకారణమైన పద్మవిభూషణ్ రామోజీరావు లేనిలోటు మీడియా రంగానికి పూడ్చలేనిదన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో డోర్నకల్ ఎలక్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గండి విష్ణు,మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మారం అనంతరాములు,కోశాధికారి సతీష్,సీనియర్ రిపోర్టర్లు దాసరోజు బాలకృష్ణ,కారంపూడి వెంకటేశ్వర్లు,గంధసిరి ఉప్పలయ్య,చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అక్షర యోధుడు ఈనాడు రామోజీరావు
## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



అక్షర విజేత చిలకలూరిపేట
రామోజీరావు తెలుగు జాతి గర్వించదగ్గ మేరునగధీరుడు..అక్షర ఆదిత్యుడిగా పత్రికా రంగంలో ఉన్నత విలువలను పెంచిన.. పంచిన యోధుడని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అభివర్ణించారు. ఈనాడు అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత మృతి పట్ల రామోజీరావు మృతి పట్ల బాలాజి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన చేస్తూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారని,. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదు... ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియజేసిందని పేర్కొన్నారు. ఆయన. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారని, ప్రజల పక్షాన నిలిచి పోరాడిన అక్షరయోధుడని కొనియాడారు. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# రామోజీరావు, మృతి దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.



అక్షర విజేత మహేశ్వరం మీడియా,
సినిమా,వ్యాపార,విద్య రంగాలలో తనదైన చెరగని ముద్ర వేసిన గొప్ప వ్యక్తి రామోజీరావు,అని మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పేర్కొన్నారు. శనివారం రామోజీ ఫిల్మ్ సిటీ లో ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు, పార్థీవదేహం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,తో కలిసి సబితా ఇంద్రారెడ్డి, నివాళులు,అర్పించారు. రామోజీరావు, మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అన్నారు. వారి మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని విచారం వ్యక్తం చేశారు. సాధారణ వ్యక్తిగా జీవనం ప్రారంభించి స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ అతిపెద్ద వ్యాపారవేత్త గా ఎదిగారన్నారు. తాను ఏర్పాటు చేసిన వివిధ సంస్థల ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. పాత్రికేయ సమాజానికి ఒక దిక్సూచిగా ఈనాడు పత్రిక ద్వారా ఉన్నత ప్రమాణాలు పాటించారన్నారు. ప్రపంచంలోని తెలుగు ప్రజలంతా గర్వపడే విధంగా ఎంతో అద్భుతమైన ఫిల్మ్ సిటీ ని నిర్మించిన ఘనత కూడా రామోజీరావు,కే దక్కుతుందన్నారు. ప్రజాహితం,సమాజహితం కోసం కృషి చేసిన రామోజీరావు మృతి ఒక్క తెలుగు ప్రజలకే కాకుండా దేశానికి కూడా తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రామోజీరావు, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కొమురవెల్లి లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న గెలుపు సంబరాలు



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లి మండల కేంద్రంలో పట్టా భద్రుల ఎమ్మెల్సీ ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎన్నికల సందర్భంగా శనివారం రోజున కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘనవిజయం సాధించిన సందర్బంగా కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో, మండల్ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణి చేయడం జరిగింది దీని తధానంతరం మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట ఇచ్చిన విధంగా 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగింది రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమం లో సానది భాస్కర్, చెరుకు రమణ రెడ్డి, పబ్బోజు రాములు చారీ, సార్ల లింగం, బ్రాహ్మణపల్లి చంద్రం, ఎక్కలుదేవి శ్రీనివాస్, మల్లం బాలయ్య, మోహన్ రెడ్డి, జనగాం శ్రీకాంత్, జంగని రవి, చింతల రమేష్, గొల్లపల్లి శ్రీనివాస్, మెడికుంట శ్రీనివాస్, స్వాములపల్లిరమేష్, ఎర్రులరాజు,ప్రభాకర్, ఉప్పలా వంశీ, మాట్లా మురళి, గుండా మహేష్, గోదాల నవీన్, కనుగుల బాబు, ఎనిశెట్టి కిరణ్ పుట్ట రమేష్, బూడిగే అనిల్ గౌడ్,ఎదుల గణేష్, అందే వీరేశం, బూడిగే బిక్షపతి గౌడ్, దండు చంద్రం, కంకణాల ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వినాయక చౌరస్తా మార్కెట్ రోడ్డు

**-తేలికపాటి వర్షానికి నిండుకుండలా మారిన వర్షపు నీరు**

**-నడవడానికి నాన్న అవస్థలు పడుతున్న ప్రజలు దీనికి తోడు రోడ్డుపై పండ్ల బండ్లు**

**-పట్టించుకోని ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు**







అక్షరవిజేత, తాండూర్
వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో తేలికపాటి వర్షానికి వినాయక చౌరస్తా మార్కెట్ రోడ్డు ప్రధాన రహదారి నిండుకుండలా మారి ప్రయాణించడానికి వీలు లేకుండా పోయిందని తాండూర్ పట్టణ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. శనివారం తాండూర్ పట్టణంలో తేలికపాటి వర్షానికి తాండూర్ పట్టణం లోని ప్రధాన మార్కెట్ రోడ్డు, వినాయక చౌరస్తాలో నిండుకుండలా మారి ప్రజలు ప్రయాణం చేయడానికి పాదాచారాల కు వాహనదారుల కు వీలు లేకుండా పోయిందని తాండూర్ పట్టణానికి చెందిన ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తమకు ఏమి పట్టదు అన్నట్టు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూస్తూ చూడనట్టు ఉండడం ఏంటని ప్రజలు అంటున్నారు. వెంటనే ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని వర్షం నీరు రహదారుల మీద నిల్వ ఉండకుండా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# తెలుగుజాతి వెలుగు పెంచిన కారణజన్ములు రామోజీరావు: ప్రత్తిపాటి

**రామోజీరావు భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**



అక్షర విజేత చిలకలూరిపేట
తెలుగుజాతి వెలుగులు పెంచిన కారణజన్ములు.... ఈనాడు గ్రూపు సంస్థల అధినేత పద్మ విభూషణ్ రామోజీరావు అని కొనియాడారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. తెలుగు జాతి సగర్వంగా మా వాడని చెప్పుకునే మీడియా మొఘల్ రామోజీరావు అస్తమయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ తీరని లోటని, తెలుగు తల్లి మరో కొడుకును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రామోజీరావు మరణవార్త విన్నవెంటనే ప్రత్తిపాటి హైదరాబాద్ వెళ్లారు. రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జర్నలిజం, సినీ రంగాలతో పాటు వివిధ వ్యాపారాలు, ప్రత్యేకించి తెలుగు భాష కోసం రామోజీరావు చేసిన కృషిని ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. కృష్ణా జిల్లాలో ఒక చిన్నగ్రామం, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి అసాధారణ స్థాయికి చేరిన బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అని, ఆయన జీవితం భావితరాలకి ఒక స్ఫూర్తి పాఠం అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, స్వయంకృషితో ఎవరు ఏ స్థాయికైనా చేరవచ్చనడానికి రామోజీరావు ఎప్పటికీ ఒక ఉదాహరణగా నిలిచిపోతారని.. అలాంటి వ్యక్తి ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబంతో పాటు తెలుగుజాతే ఇంటిపెద్దను కోల్పోయినంత బాధగా ఉందన్నారు ప్రత్తిపాటి. తెలుగు నాట తరాలను ప్రభావితం చేసిన కలం విరామం తీసుకుందన్నారు. కలం బాట పట్టి అక్షర సేద్యం చేసిన యోధుడు విశ్రాంతి తీసుకుంటున్నారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం, సమాజంలో సత్య రక్షణ కోసం, సస్యవిప్లవం కోసం రామోజీరావులా సేవలు అందించిన వ్యక్తి మరొకరు లేరని, రారు అనడంలోనూ అతిశయోక్తి లేదని, ఈ కష్టసమయంలో ఆయన కుటుంబ సభ్యులు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బంది అందరికీ ఆ భగవంతుడు తోడుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ప్రత్తిపాటి పుల్లారావు.



# అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం

**24ఏళ్ల తర్వాత కలిసిన పది విద్యార్థులు**



అక్షర విజేత మరిపెడ:-
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని శ్రీరాఘవ విజ్ఞానికేతన పాఠశాల లో 2000-2001 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతా కలిసి సంతోషంగా గడిపారు. 24 ఏళ్ల తర్వాత ఒకరొనొకరు కలుసుకోవటంతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఒకరి బాగోగులు, విశేషాలు తెలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మెళనాని అప్పటి వారి గురువులను పిలుచుని వారిని ఘనంగా సత్కరించుకున్నారు. విద్యార్థి దశలో ఉన్న వారు నేడు మంచి స్థానాల్లో ఉండటంతో గురువులు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు అబ్బయ్య, రాజేందర్, నరేందర్, వెంకోబా, సురేందర్, శ్రీను, అజ్గర్, కృష్ణ, ఉపాధ్యాయిని అరుణ ఈ కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు కె వెంకన్న, షైక్ రఫీ, ప్రభాకర్, లాల్ చంద్, అజ్జత్, భీమా తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు గ్రామంలో బడిబాట కార్యక్రమం

**బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాల చేర్పించేందుకు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.**



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల్ తుమ్మలూరులోని ప్రభుత్వ పాఠశాలని, ప్రైవేట్ పాఠశాలలకి ధీటుగా తయారుచేసుకోవడంలో భాగంగా పాఠశాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ, పాఠశాలలో ఉన్న వసతుల వివరాలు, అలాగే ప్రతిభ వంతులైన ఆధ్యాపకుల ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులు ద్వారా విద్యాభ్యాసం జరుగుతున్నా విషయాలని విద్యార్థుల తల్లితండ్రులకు వివరించటం జరిగిందన్నారు.అలాగే పాఠశాలలో ప్రస్తుతం అందిస్తున్న క్వాలిటీ అఫ్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, అలాగే ఈ సంవత్సరం నుండి పిల్లల కోసం కొత్తగా ఏర్పాటు చేసుకున్న పిఈ టీ ట్రైనర్ మరియు , ఎన్ఎంఎస్ గురుకుల ఎగ్జామ్స్, ఇతర పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, ఇంకా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా పిల్లల కోసం ఇస్తున్న ప్రత్యేక మోటివేషనల్ ప్రోగ్రామ్స్ గురించి కూడా విద్యార్థుల తల్లితండ్రులకి తెలపడం జరిగిందన్నారు.
గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతని వివరిస్తూ నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా 5 సంవత్సరాలు నిండిన విద్యార్థులని, అలాగే వివిధ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులని తుమ్మలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ చేసుకున్నమన్నారు.
దూర ప్రాంతాల్లో ఉన్న ప్రయివేట్ బడులలో చదివించకుండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ బడుల్లో చదివించి డబ్బుని, సమయాన్ని ఆదా చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులకు సూచించటం జరిగిందన్నారు.
ఈ బడిబాట కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.
సమయాన్ని ఆదా చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులకు సూచించటం జరిగిందన్నారు.
ఈ బడిబాట కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మైనర్ డ్రైవింగ్,రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పన - గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు





అక్షర విజేత గజ్వేల్ :-
గజ్వేల్ ఎన్సీసి విద్యార్థులకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాయ్స్ హబ్ ఆడిటోరియంలో మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి, రోడ్డు నిబంధనల గురించి గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళిఅవగాహన కల్పించారు.
గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైన డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.
మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.
జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, విథౌట్ సీట్ బెల్ట్, విథౌట్ హెల్మెట్, విథౌట్ డ్రైవింగ్ లైసెన్స్, ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మరియు నిబంధనలు ఎలా పాటించాలి అనే అంశంపై చట్టాలు జరిమానాలు లపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఎన్సిసి కోఆర్డినేటర్ సుదీర్, మేజర్ రాంహరి, సుబేదార్ బాచిట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట ప్రియాంక కాలనీలో మురికి కాలువల దుర్గంధం.

## పట్టించుకోని పంచాయతీ అధికారులు







అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రియాంక కాలనీ తో పాటు పలు కాలనీలలో పారిశుధ్య లోపం తో విధులు కంపు కొడుతున్నాయి.. ఈ విషయంపై పంచాయతీ అధికార్లకు ఎన్నిసార్లు ప్రజలు వివరించినా... పరిస్థితిలో మార్పు కనబడటం లేదు..
ప్రియాంక కాలనీ తో పాటు పలు కాలనీలో చెత్త పేరుకుపోయి విధులు దుర్ఘందంగా మారాయి.. గత కొన్ని నెలలుగా మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త వల్ల కొద్దిపాటి వర్షానికే మురికి కాలువలు నిండి మురికి నీరు రోడ్లపై కి ఇండ్లలోకి వస్తున్నాయి, అటువైపు వెళ్దామంటే ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి పైగా వర్షాకాలం మొదలు కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు సమస్యను తీవ్రతను గుర్తించి మోరీలలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి డంపింగ్ యార్డుకు తరలించ గలరని కాలనీలవాసులు కోరుతున్నారు.

# జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ మరియు తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ గారి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజ రమేష్.



అక్షర విజేత చిలకలూరిపేట
జనసేన పార్టి పో టీచేసిన 21 స్థానాలకు గాను 21 గెలిసిన దానిలో పవన్ కళ్యాణ్ గారితో పాటు నాదెండ్ల మనోహర్ గారి కృషి ఎంతో ఉంది అని రాజా రమేష్ అన్నారు.జనసేన పార్టీని రాష్ట్రస్థాయిలో గత ఐదు సంవత్సరాలుగా తమ భుజస్కందల పై వేసుకొని పార్టీని నడిపించినటువంటి నాయకులు మనోహర్ గారు అని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి అందుబాటు లో ఉంటూ పార్టీని బలోపేతం చేసే దానిలో మనోహర్ గారి కృషి ఏనలేదని అన్నారు. నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ప్రతిపాటి పుల్లారావు గారి గెలుపుకు కృషిచేసిన జనసేన పార్టీ నాయకులు అందర్నీ ఆయన అభినందించారు. రానున్న కాలంలో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తెలుగుదేశం ,బిజెపి పార్టీ లతో కలిసి మంచి పరిపాలన చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని మనోహర్ గారికి దుశ్యాలవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్షరయోధుడికి అశ్రునివాళి

**తెలుగు ప్రజా ఆత్మగౌరవ దిగ్గజం రామోజీ రావు**

**దివికెగిన మీడియా మొగల్ కు కన్నీటి వీడ్కోలు అందెల**



అక్షర విజేత మహేశ్వరం
సూర్యోదయం కంటే ముందే తెలుగు లోగిళ్లను పలకరించే ఈనాడు దినపత్రిక అధిపతి చెరుకూరి రామోజీరావు, శివైక్యం చెందటం బాధాకరం.ఆయన లేని లోటు మీడియా రంగానికి, యావత్ తెలుగు ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటు.
రామోజీ రావు, ఆత్మకు శాంతి చేకూరాలని.. వారి ఈనాడు, ఈటీవీ సహా రామోజీ గ్రూపుల సభ్యులందరికీ మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. బాధాతప్త హృదయంతో.
అందెల శ్రీరాములు యాదవ్.
మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి
రంగారెడ్డి జిల్లా.